
2లో...

## మతాల మధ్య చిచ్చుపెడితే ప్రజలు ఊరుకోరు

-కార్యకర్తలు లేక బౌన్సర్లను పెట్టుకొని పాదయాత్రచేస్తున్నారు
-కేసీఆర్ కుటుంబంపై ఈగ కూడా వాలనియ్యం
-రైతులకు వ్యతిరేఖంగా నల్ల చట్టాలు తెచ్చింది కేంద్రం
-మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

హన్మకొండ, ఆగష్టు 23, ప్రభాతవార్త రాష్ట్రాల మధ్య మతాల చిచ్చు పెట్టి బీజేపి రాజకీయ భోగాలు అనుభవిస్తూ కేసీఆర్ కుటుంభం కక్ష పూరిత దాడులు




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

బుధవారం 24, ఆగష్టు 2022 | 16 పేజీలు


### తోపులాట.. తోసివేతల మధ్య బండి సంజయ్..

# అరెస్ట్

- భారీగా మోహరించిన బలగాలు
- బండి దీక్షను భగ్నం చేసిన పోలీసులు

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు23, ప్రభాతవార్త: ఢిల్లీ లిక్కర్ మాఫియాతో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు రావడంతో ఆమె అవినీతికి పాల్పడుతున్నారని కవితను అరెస్టు చేయాలని డిమాండ్‌చేస్తూ బీజేపీ కార్యకర్తలు సోమవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ కవిత ఇంటిముందు ధర్నాచేశారు. ఈ క్రమంలో పోలీసులు వారిని చితకబాది 26మంది బీజేపీ కార్యకర్తలపై హత్యాప్రయత్నం కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ కవితపై తగు విచారణ జరిపి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ మంగళవారం ఉదయం



2 లో..

### కలవరపెడుతున్న..

# జ్వరాలు



2 లో..

- గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం
- దోమల నియంత్రణకు చర్యలు నిల్
- అటవీ గ్రామాల్లో అగుపించని పరిశుభ్రతా చర్యలు
- రోగులతో ఆసుపత్రులు కిటకిట

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి : జిల్లాలో విష జ్వరాలతో ప్రజలు మంచాన పడుతున్నారు. కాగా అధికారులు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు తూతూమంత్రంగా చేస్తూ మమ అనిపిస్తున్నారు. వర్షాలు పడ్డప్పుడు మాత్రం వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లి చేతులు దులుపుకుంటున్నారు. ఇప్ప టికే డెంగ్యూ, మలేరియా ఇతర వైరల్ జ్వరాలతో ఆసుపత్రులన్నీ రోగులతో నిండిపోయాయి. డెంగ్యూ జ్వరంగా నిర్ధారణ అయితే రక్తకణాలు తగ్గుముఖం పట్టి ప్రమాద భరితంగా మారుతున్న పరిస్థితి నెలకొన్నది. దాంతో చిన్నపాటి జ్వరాలు సోకినా ప్రజలు భయాందోళన చెందుతున్నారు.





### అన్నదాతలకు విద్యుత్ కష్టాలు

- 15 రోజులైనా పట్టించుకోని విద్యుత్ అధికారులు
- పంటను కాపాడుకునేందుకు రైతుల ఇక్కట్లు

16లో...

### నకిలీ పత్రాలతో.. బీమా సొమ్ము

# స్వాహా

8లో...



- నిందితులను అరెస్టు చేసిన పోలీసులు
- నగదు, వాహనాలు స్వాధీనం

## తోపులాట.. తోసివేతల మధ్య బండిసంజయ్ అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి..)

10గంటలకు జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని పాముసూరు గ్రామశివారున గల తన విడిదివద్ద ధర్మదీక్ష చేయడానికి సన్నద్ధమయ్యారు. ఈ క్రమంలో జఫర్‌గడ్ మండలం ఉప్పుగల్ గ్రామంలో బండిసంజయ్‌కుమార్ ప్రజాసంగ్రామ యాత్రను అడ్డుకోడానికి స్టేషన్‌ఘన్‌ఫూర్, పాలకుర్తి, వర్ధన్నపేట నియోజకవర్గాల నుంచి టీఆర్ఎస్ కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈక్రమంలో శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా ముందస్తుగా బండిసంజయ్‌కుమార్ విడిదివద్ద పోలీసులు భారీగా మోహరించారు. శాంతిభద్రతల దృష్టా ్య గొడవలు కాకుండా ఉండడానికి పోలీసు ఉన్నతాధికారులు బండిసంజయ్‌ని ధర్నా విరమించాలని కోరారు. ధర్మదీక్ష చేయడానికి బస్సు దిగుతున్న క్రమంలో సంజయ్‌కుమార్‌ను పోలీసులు అరెస్టు చేశారు. బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ పోలీసు జులుం నశించాలి, కేసీఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ బీజేపీ కార్యకర్తలు పెద్దఎత్తున బండి కాన్వాయ్‌కి అడ్డుపడ్డారు. ఈసంఘటనతో అరగంటపాటు ఉద్రిక్తత నెలకొంది. ఎట్టకేలకు తోపులాటలు, తోసివేతల మధ్య పోలీసులు బండిసంజయ్‌కుమార్‌ను అరెస్టుచేసి ధర్మదీక్షను భగ్నంచేశారు. అనంతరం బండిసంజయ్‌ని పోలీసులు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి అక్కడినుంచి కరీంనగర్‌లోని బండిసంజయ్ నివాసానికి తరలించి హౌజ్ అరెస్టు చేశారు.

## కలవరపెడుతున్న విష జ్వరాలు..

(మొదటి పేజీ తరువాయి..)

సాధారణంగా జూలై చివరి నుండి అక్టోబర్ వరకు వర్షాలు పడటం, వాతావరణంలో మార్పులతో సీజనల్ వ్యాధులు, జ్వరాలు అధికంగా ప్రబలే ప్రమాదం ఉంది. అయితే వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వైద్య శిభిరాలు నిర్వహించడంలో, గ్రామ ప్రజలకు వైద్య సిబ్బందితో అవగాహన కల్పించడంలో విఫలమయ్యారనే చెప్పుకోవచ్చు. ఇప్పటికే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు సూచిస్తున్నా కానీ మారుమూల గ్రామాలు మరియు అటవీ గ్రామాల్లో అవి ఏమాత్రం ఆచరణకు నోచుకోక పోవడం గమనార్హం. ఏది ఏమైనా కానీ విష జ్వరాలు, వైరల్ జ్వరాలు మరింత పెరుగకుండా కట్టడి చేయాల్సిన అవసరం వైద్య, ఆరోగ్య శాఖపై ఎంతైన ఉంది.

### -ఉదాసీనంగా పారిశుధ్య చర్యలు...

జిల్లాలోని మండలాల్లో పారిశుధ్య చర్యలు మొక్కుబడిగా నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దోమల నివారణ కోసం అధికారులు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టడం లేదు. కొన్ని గ్రామాల్లో అక్కడక్కడ ఫాగింగ్ స్ప్రే నిర్వహిస్తు మమా అనిపించుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అయితే మురుగు నీటి కాలువలు రోడ్లమీదే పొంగి పోర్లుతున్నాయి. దీంతో దోమలు ప్రబలడంతో పాటు అంటు వ్యాధులు కూడా అదే స్థాయిలో విస్తరిస్తుండడం గమనార్హం. గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాల్సిన ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు నామమాత్రంగా చర్యలు చేపడుతున్నారు. దోమల నివారణకు చర్యలెప్పుడూ తీసకుంటారని మారుమూల గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొన్ని గ్రామాల్లోని వార్డులలో డ్రైనేజీ కాలువల నిర్మాణాలు చేపట్టకపోవడంతో ఇండ్ల ముందే మురుగునీరు నిల్వ ఉండడం, లోతట్టు ప్రాంతాల్లో శుభ్రం చేయకపోవడం, డ్రైనేజీ కాలువల్లో చెత్తా చెదారం వారాల తరబడి తీయక పోవడం, డ్రైనేజీ వ్యవస్థ అస్థవ్యస్థంగా ఉండడం మూలంగా దోమల బెడద ఎక్కువగా ఉంటుంది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం ప్రజలు అనారోగ్యాల భారిన పడకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

### -వైరల్ జ్వరాలతో అల్లాడుతున్న జనం

ఇటీవల జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా దోమల వ్యాప్తి మరింత పెరిగింది. దీంతో దోమ కాటుకు చాలా మంది మంచాన పడుతున్నారు. మరికొంత మంది టైఫాయిడ్, మలేరియా జ్వరాల భారిన పడి ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం పొందుతున్నారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ప్రయివేటు ఆసుపత్రులను రోగులు ఆశ్రయిస్తున్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబాలు అప్పోసోప్పో చేసి చికిత్స చేపించుకుంటున్నారు. ఏది ఏమైనా కానీ దోమల నివారణ కోసం అనేక నిధులను వెచ్చించి దోమలను పూర్తి స్థాయిలో అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## మతాల మధ్య చిచ్చుపెడితే ప్రజలు ఊరుకోరు

(మొదటి పేజీ తరువాయి..)

చేస్తే తెలంగాణ ప్రజలు ఊరుకోరని గ్రామీణ పంచాయితీ శాఖ గ్రామీణ మంచినీటి సరఫరాల శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఆరూరి రమేష్ గుండు సుధారాణి ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆరూరి రమేష్, నన్నపునేని నరేందర్ కుడా చైర్మన్ సుందర్ రాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ ముప్పై సంవత్సరాలుగా రాజకీయాల్లో వున్నాను చాలా రాజకీయ పార్టీలను చూసా బీజేపి ఇలాంటి నీచమైన పార్టీని చూడలేదు. ప్రజాసంగ్రామ యాత్ర పేరుతో కొన్ని రోజుల నుంచి తొండి సంజయ్ మత విద్వేశాలను రగిలిస్తూ పాద యాత్ర చేస్తున్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులపై దొంగ ప్రకటనలు చేస్తు ఒక మహిళ అని చూడకుండా కవిత ఇంటిపై బీజేపి చేసిన దాడిని తెలంగాణ ప్రజానీకం ముక్తకంఠంతో ఖండి స్తున్నారు .ప్రభుత్వాలను కూలదోసే కుట్రలు చేస్తూ షిండేలున్నారని శిఖండిలున్నారని బెదిరిస్తే భయపడే వాళ్లు లేరని మతాల మధ్య చిచ్చు పెడి తే రాబోయే రోజుల్లో మీకు శిక్ష తప్పదన్నారు.

### ఎమ్మెల్యేలు మాట్లాడుతూ...

బండి సంజయ్‌ది ప్రజా సంకల్ప యాత్ర కాదు ఇది ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే యాత్ర అనేక ఉద్యమాలు చేసిన కవిత ఇంటిపైన చేసిన దాడి కక్షపూరితంగా ఉందన్నారు. తెలంగాణ సంస్కృతి అయిన బతుకమ్మను ఎవరు పట్టించుకోని సమయంలో కవిత ఒక గుర్తింపు తెచ్చారు. ఎన్ని ఆశలు పెట్టినా కూడా ప్రాణాలకు తెగించి కొట్లాడి తెలంగాణ సాధించారు. విభజన హామీలు కూడా నెరవేర్చలేని బీజేపి కేసులు పెడుతానంటే భయపడే ముచ్చటేలేదని తేల్చి చెప్పారు. ఒక గుజరాత్ వ్యక్తి బూట్లు మోసిన బండి సంజయ్ బయ పట్టిస్తే భయపడడానికి ఇక్కడ సిద్ధంగా ఎవరు లేరన్నారు. టీఆర్ఎస్ ఉద్యమ పార్టీ కేసీఆర్ ఉద్యమ నాయకుడు కేసీఆర్‌ను ఎదుర్కోలేక బీజేపి కుంటి సాకులతో కవితపై నిరాధార నింధారోపణలు చేస్తోంది. కేసీఆర్‌పై ఇలాంటి ఆరోపణలు చేసినా ఉక్కు సంకల్పంతో ఉద్యమాన్ని నిలబెట్టారు. దేశానికి ఆదర్శ వంతమైన పరి పాలన చేస్తున్నారు. కేసీఆర్‌ను ఎలా ఎదుర్కొవాలో తెలియక బీజేపి బురదజల్లే రాజకీయం చేస్తోంది. తప్పుడు కేసులకు టీఆర్ఎస్ బెదిరిపోదు. మునుగోడు ప్రజలు మీకు బుద్ధి చెప్తారు. మునుగోడులో గోడే మిగులుతుం దని ఎన్నో త్యాగాలకు ఓర్చి, తెలంగాణను తెచ్చి, బంగారు తెలంగాణ చేస్తున్న సీఎం కేసీఆర్, కేటీఆర్, కవిత కుటుంబం కోసం ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉంటామని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రి హెచ్చరించారు.

## బండి సంజయ్‌కుమార్ అక్రమ అరెస్టుకు నిరసనగా ధర్నా

**ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి, ఖమ్మం:** ఖమ్మం నగరంలోని జెడ్పీ సర్కిల్‌లోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ టీఆర్ఎస్ పార్టీకి తొత్తులుగా మారారని అన్నారు. పాదయాత్ర నిర్వహిస్తున్న తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్‌ను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని అన్నారు. పాదయాత్ర నిర్వహిస్తున్న దగ్గర టీఆర్ఎస్ నాయకులు భారతీయ జనతాపార్టీ ఫ్లెక్సీలు తగలబెట్టి రోడ్లపైకి వచ్చి రౌడీమూకల లాగా దాడులకు తెగబడుతుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర వహించటం దారుణమని అన్నారు. టీఆర్ఎస్ నాయకులను కంట్రోల్ చేయలేక మా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్‌ని అరెస్ట్ చేశారని ఆరోపించారు.

**ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో తెలంగాణ ర్త్రాష సీఎం కుమార్తె..:** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇరుక్కుపోయారని దాని నుంచి తెలంగాణ ప్రజలను దృష్టి మరల్చేందుకే టీఆర్ఎస్ ప్రభుత్వం బండి సంజయ్‌కుమార్‌ను అరెస్ట్ చేశారని అన్నారు.

శాంతియుతంగా ఎమ్మెల్సీ కవిత ఇంటి వద్ద నిరసన తెలియజేస్తున్న పార్టీ నాయకులు, మహిళా మోర్చా నాయకులపై పోలీసులు అక్రమంగా దాడిచేసి అరెస్టు చేశారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని, ఇప్పటికైనా పోలీసులు టీఆర్ఎస్ పార్టీకి గులాంగిరి చేయటం మానుకోవాలని హితవు పలికారు. తమ పార్టీ రాబోయే రోజుల్లో అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి తట్టుకోలేక తమ నాయకుడిని అక్రమంగా అరెస్టు చేశారని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్యామ్‌రాథోడ్, రుద్రప్రదీప్, జిల్లా ఉపాధ్యక్షురాలు మందా సరస్వతి, యువమోర్చా ఖమ్మంజిల్లా అధ్యక్షులు అనంత ఉపేందర్‌గౌడ్, నాయకులు వీరవెల్లి రాజేష్, నల్లగట్టు ప్రవీణ్, విజయరెడ్డి, అనిత, రజిని, సుగుణ, నెల్లూరు కోటేశ్వరరావు, మోతుక్కూరు శ్రీనివాసరావు, ఢీకొండశ్యామ్, దుద్దుకూరు కార్తీక్, విజయరాజు, కొవ్వూరు నాగేశ్వరరావు సతీష్, వల్లాల రమేష్, కందుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకుంటానని బెదిరింపులు

**నెక్కొండ, ఆగస్టు 23, ప్రభాతవార్త**



నెక్కొండ మండల కేంద్రంలోని ఓ ప్రబుద్దుడు ఆత్మహత్య చేసుకుంటానని పోలీసులను బెదిరిస్తూ ముప్పుతిప్పలు పెడుతున్న సంఘటన మంగళవారం మళ్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన పోరాండ్ల వీరన్న అనే ఓ యువకుడు మధ్యానికి బానిసై పలుమార్లు ఆత్మహత్య చేసుకుంటున్నా నా డిమాండ్లను నెరవేరుస్తారా లేదా అని పోలీస్ సిబ్బందిని బెదిరించి తన ప ంతం నెరవేర్చుకోసాగాడు. ఇదే క్రమంలో మళ్లీ మంగళవారం సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో నెక్కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పక్కన గల టవర్‌ను ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని స్థానికులను బెదిరించడంతో పోలీసులు హుటాహుఠిన అక్కడికి చేరుకున్నారు. తన ఆత్మహత్య కారణాలేంటీ నీకేం కావాలి అని పోలీసులు అడుగగా తాను గ్యాస్ మొద్దు అమ్ముకొని మధ్యం సేవించినట్లు, మళ్లి తనకు గ్యాస్ మొద్దు కావాలని అడుగగా దానికి అంగీకరించిన పోలీసులు ఇస్తామన్న ససేమీరా రేపు ఉదయం వరకు దిగనని పంతం పట్టి కూర్చున్నాడు. దీంతో స్థానిక ఎస్ఐ, సిఐలకి సవాలుగా మారింది.

## కన్నుల పండుగగా భద్రాద్రి రామయ్య నిత్య కళ్యాణం



**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం మంగళవారం భక్తజనుల నడుమ కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతును ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండుగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షింతలు, ప్రసాదం వితరణ అందజేసారు.

## హెడ్‌మాస్టర్ రామారావు సస్పెండ్

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 23, ప్రభాతవార్త:** వైరా మండలం కేజీసిరిపురం జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు ఎస్.రామారావును సస్పెండ్ చేసినట్లు వరంగల్ ఆర్జేడీ నుండి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఖమ్మం జిల్లా డిఈవో ఎస్.యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినులపట్ల అసభ్యంగా ప్రవర్తించిన అంశంలో హెచ్.ఎం.పై విచారణ చేపట్టి సంబంధిత నివేదికను వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులకు పంపించటం జరిగింది. వారి ఆదేశానుసారం మంగళవారం హెడ్‌మాస్టర్ రామారావును విధుల నుండి సస్పెండ్ చేయటం జరిగిందని తెలిపారు. విద్యార్థినుల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## ఖమ్మం యువకులకు అవార్డులు



**ఖమ్మం,ఆగస్టు 23, ప్రభాతవార్త :** భారత స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాలను పురస్కరించుకొని అర్పిత సాంస్కృతిక సంస్థ వివిధ రంగాలలో విశేష కృషి చేసిన వ్యక్తులకు అవార్డులు ప్రధానం చేసింది. హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం పట్టణానికి చెందిన ఇటికాల దుర్గాసాయికిరణ్, ఉమాశంకర్ నాగేంద్రలకు నిర్మాణ రంగంలో 3డి ఎలివేషన్స్ రంగంలో చేసిన కృషికి గుర్తింపుగా అవార్డ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు గనగళ్ల విజయ్‌కుమార్, దైవజ్ఞ శర్మ పాల్గొన్నారు.

# పోచమ్మ దేవాలయంలో చోరి

## పోలీసులకు ఫిర్యాదు చేసిన దేవాలయ నిర్వాహకులు

**నల్లబెల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త**

పోచమ్మ దేవాలయంలో భక్తుల కానుకల హుండిని బోర్లాపడేసి నగదు, కానుకలను అపహరించిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. దేవాలయ నిర్వాహకులు, విశ్వబ్రాహ్మణ సంఘం కమిటి సభ్యుల కథనం ప్రకారం శ్రావణమాసం ప్రారంభమైన గత 20 రోజుల నుండి పోచమ్మతల్లి బోనాల పండుగ కొనసాగిందని ఈ నేపథ్యంలో బుధ, శుక్ర ఆదివారాలలో ప్రజలు భోనాల పండుగ సందర్భంగా అమ్మను దర్శించుకొని తమ శక్తి కొలది ధన రూపంలో వస్తు రూపంలోని కానుకలు హుండీలో వేసి ఘనంగా ఆ పండుగను నిర్వహించుకున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం విశ్వబ్రాహ్మణ కమిటీ సభ్యులు దేవాలయాన్ని శుభ్రం చేసేందుకు అక్కడికి చేరుకోగా వేసిన తాళం వేసినట్లు ఉన్నప్పటికి అందులో హుండిని మాత్రం ద్వారానికి దగ్గరగా తీసుకొని గుర్తు తెలియని వ్యక్తులు ఆహుండిని బోర్లించి నగదుతో పాటు కానుకలను అపహరించినట్లు వారి దృష్టికి రావడంతో




వెంటనే స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆ సంఘం కమిటీ సబ్యులు పేర్కొన్నారు. ఇలాంటి అపహరణకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని అమ్మవారి కానుకలను తిరిగి తెప్పించాల విశ్వబ్రాహ్మణ సంఘం పోలీసులను కోరింది. ఆ సంఘం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నార్లాపురం రాజారాం పేర్కొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన రిటైర్డు టీచర్ మృతి

**ములుగు, ఆగస్టు 23, ప్రభాతవార్త :**



రాఖీ పండుగ రోజున ప్రమాదంలో గాయపడిన బండారుపల్లి గ్రామానికి చెందిన బొచ్చు సమ్మయ్య (64) రిటైర్డు టీచర్ చికిత్స పొందుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో సోమవారం ఉదయం మృతి చెందాడు. వివరాలలోకి వెళితే.., మృతుడు సమ్మయ్య తన స్వగ్రామమైన బండారుపల్లిలో రాఖీ పండుగ రోజున ఇంటి నుండి బైక్ పై బయటకు వెళ్లగా రోడ్డుపైన టాటా ఏస్ వాహనం అతి వేగంగా వచ్చి బైక్ ను ఢీ కొట్టగా తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే ములుగు ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా వారు వరంగల్ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించగా అక్కడికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. పరిస్థితి సీరియస్ గా ఉండటంతో వైద్యుల సూచనమేరకు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాగా మృతుడు సమ్మయ్య వెంకటాపూర్ మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సుధీర్ఘ కాలం విధులు నిర్వర్తించాడు. మండల లిటరసీ ఆర్గనైజర్‌గా, ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించి మంచి పేరును సంపాదించుకున్నాడు. ప్రమాదవశాత్తు జరిగిన విషాధకర సంఘటనలో సమ్మయ్య మరణించడంతో ములుగు ప్రాంతంలో విషాదచాయలు నెలకొన్నాయి.

# పంటల నమోదు పరిశీలన



**దుగ్గొండి, ఆగస్టు 23, ప్రభాతవార్త**

పంటల నమోదు వివరాలను సేకరించాలని ఏడిఎ కే.అవినాష్‌వర్మ అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో 20 నెంబర్ సర్వేలో వేసిన రైతుల పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంటలు వేసిన వివరాలను వ్యవసాయ కార్యాలయంలో నమోదు సుకోవాలన్నారు. సర్వే నెంబర్ల పంటల వివరాలను నమోదు తప్పకుండా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో దయాకర్ ఉన్నారు.

# విఆర్‌ఏల సమ్మెకు తహశీల్దార్ సంఘీభావం

**మహముత్తారం, ఆగస్టు 23, ప్రభాతవార్త**

విఆర్‌ఏ జేఏసీ పిలుపు మేరకు మహముత్తారం మండలకేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ముందర విఆర్‌ఏల నిరవధిక ధీక్ష కొనసాగుతుంది. కాగా విఆర్‌ఏలు చేపడుతున్న సమ్మె శిభిరం వద్దకు తహశీల్దార్ పాలకుర్తి మాధవి, సీనీయర్ అసిస్టెంట్ శివప్రసాద్ చేరుకొని మంగళవారం సంఘీభావం తెలిపారు.



# లింగగిరి మాజీ ఎంపిటిసి మృతి

**చెన్నారావుపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త**



అనారోగ్యంతో మాజీ ఎంపిటిసి మృతిచెందిన సంఘటన మండలంలోని లింగగిరి గ్రామంలో నెలకొంది. గ్రామానికి చెందిన కుక్కల రామచంద్రు(65) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాపడుతున్నారన్నారు అనారోగ్యం విషమించి ఆసుపత్రిలోనే చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతిచెందారన్నారు. మృతునికి భార్య కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారన్నారు. కాగా రామచంద్రు 2001 స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుండి ఎంపిటిసిగా గెలుపొందిన గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేశాడని స్థానికులు పేర్కొన్నారు. అలాగే టిడిపి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరాడన్నారు.

**కాంగ్రెస్ నాయకుల పరామర్శ....**

కాగా విషయం తెలుసుకున్న పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి గ్రామానికి చేరుకొని రామచంద్రు మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట గ్రామ సర్పంచ్‌లు మాదారపు భాస్కర్, సిద్దెన రమేష్, సొసైటి మాజీ చైర్మన్లు వెంకటరెడ్డి, శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ కుసుమ చెన్నకేశవ, గ్రామపార్టీ అధ్యక్షుడు చిందం కుమార్, గణేష్, మైపాల్‌రెడ్డి, ఒరుగంటి ప్రభాకర్, సప్పిడి సాగర్, చీకటి చిన్నరాజు, తాడెం ప్రభాకర్, వేణు, తదితరులు ఉన్నారు.

# సమస్యలను పరిష్కరించాలని ఎన్‌ఎంఎంఎస్ సూపర్‌వైజర్ల వినతి



**నర్సంపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గ ఎన్‌ఎంఎంఎస్ సూపర్‌వైజర్లు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని మంగళవారం కలిసి సమస్యలను విన్నవించుకున్నారు. నర్సంపేట నియోజకవర్గంలోని దుగ్గొండి, నల్లబెల్లి, నెక్కొండ, చెన్నారావుపేట, ఖానాపురం, నర్సంపేట మండలాల్లో గత కొన్ని సంవత్సరాలుగా సైపర్‌వైజర్‌గా పని చేస్తూ ప్రభుత్వం అమలు చేసే ఉపాధిహామి పథకం విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేసిన తమకు గుర్తించి, ఫీల్డ్ అసిస్టెంట్లు లేని గ్రామపంచాయతీలలో అదేవిధంగా ఫీల్డ్ అసిస్టెంట్స్ సస్పెండ్ అయిన లేదా మరణించిన గ్రామపంచాయతీలలో ప్రస్తుతం ఎన్‌ఎంఎంఎస్‌లుగా పనిచేస్తున్న మమ్మల్ని ఫీల్డ్ అసిస్టెంట్లుగా విదుల్లోకి తీసుకొని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ అన్ని మండలాలకు ఎందిన ఎన్‌ఎంఎంఎంఎస్ సూపర్‌వైజర్స తదితరులు పాల్గొన్నారు.

# షాలేమ్ యూత్ క్లబ్ (ఎస్‌వైసి) నూతన కార్యవర్గం ఎన్నిక

**పోచమ్మమైదానం, ఆగష్టు 23, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకం వర్గంలోని దేశాయ్‌పేటకు చెందిన షాలేమ్ యూత్ క్లబ్ (ఎస్‌వైసీ) నూతన కార్యవర్గాన్ని సభ్యులందరూ కలిసి ఎన్నుకున్నారు. మంగళవారం దేశాయిపేటలో జరిగిన సర్వసభ్య సమావేశంలో 2022-24 కాల పరిమితికి అధ్యక్షులు సదువాల విజయ్, కార్యదర్శిగా కలకోట్ల చిరంజీవి, కోశాధికారిగా దౌడు విక్రమ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో పాటు కమిటీ సభ్యులను కూడా ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. తమ ఎంపికకు కృషి చేసిన సభ్యులకు నూతన అధ్యక్షులు విజయ్ కృతజ్ఞతలు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## గుడుంబా స్థావరాలపై దాడులు



**పర్వతగిరి, ఆగస్టు 23, ప్రభాతవార్త**

పర్వతగిరి మండలంలో దౌలత్ నగర్ ఆమ్లెట్ టుక్యాతండాలో పర వ్తతగిరి ఎస్ఐ దేవేందర్ వారి సిబ్బందితో సహా నమ్మదగిన సమాచారం మేరకు గుడుంబాస్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడుల్లో సుమారు 50 లీటర్ల మెల్లం పానకం, 4 లీటర్ల గుడుంబా, గుడుంబా బట్టీకి అవసరమైన సామాగ్రి లభించినట్లు, బెల్లంపానకం ద్వంస చేసి నాలుగులీటర్ల గుడుంబానుస్వాధీనం చేసుకొని నిందితుడు మాలోతు వీరన్నఅనే వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**నెక్కొండ, ఆగస్టు 23, ప్రభాతవార్త**

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి నియంత్రించాలని ఎస్ఐ సీమా పర్వీన్ అన్నారు. మంగళవారం నెక్కొండ మండలంలోని గొట్లకొండ గ్రామంలో నెక్కొండ పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి పోలీస్ కళాబృందం అవగాహన కల్పించారు. పోలీస్ బృందం వారు గ్రామస్తులకు నాటికల ద్వారా అవగాహన కల్పించారు. ప్రజలు మూడనమ్మకాలను నమ్మవద్దని సైబర్ క్రైమ్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాల్యవివాహాల నిర్మూళనకు ప్రతి ఒక్కరు సహకరించాలని, బాల్యవివాహాలు చట్ట విరుద్ధమన్నారు. యువత మత్తుపదార్థాలకు బానిసలు కావద్దని గుట్కా, అంబర్, గంజాయి, గుడుంబా లాంటి వాటిని నిషేదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుల దురహంకార హత్యలు నశించాలి

**కాటారం, ఆగస్టు 23, ప్రభాతవార్త**

బహుజన సమాజ్ పార్టీ కాటారం మండల కన్వీనర్ బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో రాజస్థాన్ రాష్ట్రంలో ఓపాఠశాలలో త్రాగునీరు తాగడానికి కుండను తాకినందున కుల అహంకారంతో విద్యార్థి ఇంద్రకుమార్ మేఘాలాల్‌ను అతి కిరాతకంగా కొట్టి చంపిన ఉపాధ్యాయుడిని వెంటనే ఉరి తీయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జ్ జనగామ రవికుమార్, కందుగుల రాజన్న హజరై మాట్లాడారు. రాజస్థాన్ రాష్ట్రంలో ఓపాఠశాలలో కుల అహంకారంతో విద్యార్థినీ కొట్టి చంపిన ఘటనపై నేటికి ఆరాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం దారుణమని అన్నారు. నేటికి దేశంలో రోజురోజుకు కులాలు, మతాల పేరిట బహుజన సమాజంపై దాడులు, హత్యలు, మానభంగాలు జరుగుతున్న ప్రభుత్వాలు మౌనం వహించడం దురదృష్టకరమని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షులు రామిళ్ల రాకేష్, ఉపాధ్యక్షులు జనగామ నాగరాజు, సీనీయర్ నాయకులు ఇరికిల్ల నరసన్న, పలిమెల, మహముత్తారం మండల కన్వీనర్లు కలుగూరి వెంకట్, రామగిరి రాజు, కో-కన్వీనర్ రామ్మూర్తి, గోపి, మాలభేరి రాష్ట్ర కన్వీనర్ పీక కిరణ్, యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు బాపు, బివిఎఫ్ కన్వీనర్ కొమ్ము రాజేష్, కలంవచర్ల సెక్టార్ అధ్యక్షుడు బొంకూరి అజయ్, బీరెల్లి మహేష్, వినోద్, కత్తెర్ల గణేష్, సీనీయర్ నాయకులు పొట్ట పోషన్న తదితరులు పాల్గొన్నారు.




## బంద్‌లో పాల్గొన్న విద్యార్థి సంఘాలు



**పర్వతగిరి, ఆగస్టు 23, ప్రభాతవార్త**
రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయాపూర్ గ్రామంలో దళిత విద్యార్థి ఇంద్రకుమార్ మెగ్వాల్‌మృతికి నిరసనగా ఐక్య విద్యార్థి సంఘాల బంద్‌కు పిలుపునిచ్చిన సందర్భంగా పర్వతగిరిలో విద్యాసంస్థల బంద్‌లో ఎబిఎస్‌ఎఫ్ స్వేరోస్ ఇంటర్నేషనల్ పర్వతగిరి మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఎబిఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు జెరిపోతుల వంశీకృష్ణ మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువే కుల దురహంకారంతో విద్యార్థిపై దాడి చేసిన అతని మృతికి కారకుడవడం చాలా బాదాకరమని ఈసంఘటన ద్వారా దేశంలో కుల వ్యవస్థ ఇంకా ఎంతటి విషపుకోరాలు చాచి ఉందో అర్థం అవుతుందని అన్నారు. కుల దురహంకారంతో విద్యార్థిపై దాడిచేసి అతని మృతికి కారకుడవడం చాలా బాధాకరమని ఈ సంఘటన ద్వారా దేశంలో కుల వ్యవస్థ ఇంకా ఎంతటి విషపు కోరలు చాచి ఉందో అర్థం అవుతుంది అని అన్నారు. కుల దురహంకారపు హత్యలు సహించకూడదని అందరు కుల నిర్మూలన కోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ ఇంటర్నేషనల్ పర్వతగిరి మండల అధ్యక్షులు కాసర్ల రాజు, మండల ఇంచారి భూక్య ప్రవీణ్, మండల నాయకులు రాజ్‌కుమార్, ప్రణీత్, వెంకట్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఏల సమ్మెకు మద్దతు తెలిపిన స్వేరోస్



**పర్వతగిరి, ఆగస్టు 23,ప్రభాతవార్త**
వీఆర్‌ఏల నిరవధిక సమ్మెకు స్వేరోస్ ఇంటర్నేషనల్ పర్వతగిరి మండల కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి గారే జయరాజ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వీఆర్‌ఏల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో వీఆర్‌ఏలు చేపట్టే ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ తాము కూడా వారితో కలిసి ఉత్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ ఇంటర్నేషల్ పర్వతగిరి మండల అధ్యక్షుడు కాసర్ల రాజు, మండల ఇంచార్జి భూక్య ప్రవీణ్,జిల్లా నాయకులు జెరిపోతుల వంశీకృష్ణ, మండల నాయకులు రాజ్‌కుమార్, ప్రణీత్, శ్రీధర్,రాజు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా చదువండి స్వేచ్ఛగా జీవించండి

**భీమదేవరపల్లి, ఆగష్టు 23, ప్రభాతవార్త**
మండలంలోని వివిధ పాఠశాలను సందర్శించి పాఠశాలలను ఒక్కరోజ బందులో నిరసన చేపట్టాలని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం ఎమ్మార్పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకన్న మాదిగ మాట్లాడుతూ రాజస్థాన్‌లో ఓ పాఠశాలలో దళిత విద్యార్థిపై అధ్యాపకుడు మంచినీళ్లు తాగినందుకు చావు దెబ్బలు కొట్టగా, గత మూడు రోజుల క్రితం మృతి చెందిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలో కానీ మరెక్కడైనా ఇలాంటి జరగకూడదన్నారు. కులంపేరుతో దాడులు చేసిన కులం పేరుతో దూషించిన కఠిన చర్యలుంటాయని ఈసందర్భంగా అన్నారు. విద్యార్థుల కష్టపడి ఇష్టంగా చదవాలని అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని స్వేచ్ఛగా చదువాలని విద్యావేత్తలుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు ఎమ్మార్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.



## విద్యాసంస్థల బంద్ విజయవంతం

**పరకాల, ఆగస్టు 22, ప్రభాతవార్త**
పరకాల పట్టణంలోని ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ప్రైవేటు విద్యా సంస్థలు విజయవంతంగా బంద్ నిర్వహించారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ, ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రభుత్వ పాఠశాలలు బంద్ పాటించారు. ఇంద్రకుమార్ మేఘాలు హత్యకు నిరసనగా దేశవ్యాప్తంగా మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు విద్యా సంస్థల బంద్ విజయవంతంగా కొనసాగినట్లు ఎంఆర్‌పిఎస్ మండల ఇచార్జి ఏకు శంకర్ తెలిపారు.

ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ రాజస్థాన్ జిల్లా జలోర్‌లో గల సునారా గ్రామంలో విద్య శిశు మందిర్ అనే ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న ఇంద్ర మెగ్వాల్ అనే దళిత విద్యార్థి దాహంతో కుండలో నీళ్లు త్రాగినందుకు జులై 20న అగ్రవర్ణాలకు చెందిన ఉపాధ్యాయులు విచక్షణా రహితంగా కట్టడంతో, చెవిలో, తలకు భలమైన గాయాలు కావడంతో దాదాపు 25 రోజులు చికిత్స పొందుతూ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజున తుది శ్వాస విడిచాడన్నారు. ఇంత జరిగినప్పటికి కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. దేశానికి స్వాతం త్ర్యం వచి 75 సంవత్స రాలు గడుస్తున్నా దళిత విద్యార్థులకు, పేద ప్రజలకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. రాజస్థాన్‌లో అగ్రవర్ణాల ఉపాధ్యాయుని చేతిలో చనిపోయిన ఇందిరా మేగ్వాల్ కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే 50లక్షల రూపాయలను, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుడిని పూర్తిగా ఉద్యోగం నుండి తొలగించాలని భవిష్యత్‌లో ఇలాంటి దాడులు జరగకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ మండల ఇంచార్జి గోనెల రమేష్‌ముదిరాజ్, ఎమ్మెస్‌ఎఫ్ మండల అధ్యక్షుడు బొజ్జ హేమంత్, కోగిల ప్రేమ్, ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్,ప్రశాంత్, అజయ్, రాహుల్, వంశీ, సాయి, తేజ, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.





## బండి సంజయ్‌ని అరెస్టు చేయడం అమానుషం



**రాయపర్తి, ఆగస్టు 23, ప్రభాతవార్త**
బండి సంజయ్‌ని అరెస్టు చేయడం అమానుషమని బిజెవైఎం పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ ఎనగందుల శ్రావణ్‌కుమార్ అన్నారు. మంగళవారం రాయపర్తిమ ఒడల కేంద్రంలో బిజెవైఎం మండల అధ్యక్షులు రాపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్నతరుణంలో పోలీసులు అడ్డుకొని అరెస్టు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రములో అవినీతి, నియంత కుటుంబ పాలన జరుగుతుంది అని కల్వకుంట్ల కవిత ఢిల్లీలో మద్యం వ్యాపారంలో అక్రమంగా దొరికే రాష్ట్రాన్ని అవహేళన పాలు చేస్తున్న తరుణంలో బిజెపి కార్యకర్తలు కవిత ఇంటిని ముట్టడించారు. ఈ కారణంగా వారిని విచక్షణ రహితంగా కొట్టి రామాండ్ చేయడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ శాంతియుత నిరసన తెలియజేస్తున్న సందర్భంగా వేల సంఖ్యలో పోలీసులు, టీఆర్ఎస్ గుండాలు మొహరించి సంజయ్ మీద దాడికి యత్నించి అరెస్టులు చేయడం దారుణమన్నారు. కార్యకర్తలను విచ్చలవిడి చేస్తూ ఫ్లెక్సీలు, జెండాలు, తగటబెట్టి శునకానంద పొందుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజా సంగ్రామ యాత్ర ఎవరు ఎన్నిక కుట్రలు చేసినా కుతంత్రాలు చేసిన ఆగే ప్రసక్తి లేదని హెచ్చరించారు. యాత్ర ఇంకా ఉవ్వేత్తున చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మూరుగు నవీన్,బిజెవైఎం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, పెండ్యాల గణేష్; కార్యదర్శి కొమ్ము ప్రకాష్, సందీప్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేతల చర్య దుర్మార్గం

### ఎమ్మెల్సీ మాజీ ఎంపీ కవితను పరామర్శించిన ఎమ్మెల్యే ధర్మారెడ్డి

**పరకాల, ఆగస్టు 23, ప్రభాతవార్త**
నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇంటిపై బిజెపి నేతలు దాడి చేయడం దారుణమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం ఎంపి కవితను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ బిజెపి నేతలు ఇలాంటి పనులు చేయడం సిగ్గుచేటని అన్నారు. మాకు వేలాది మంది సైన్యం ఉంది. మీ ఇండ్ల మీదికి, పార్టీ ఆఫీసుల మీదకు వస్తే మీ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.గతంలో తన ఇంటిపై కూడా దాడికి పాల్పడినట్లు ఎమ్మెల్యే తెలిపారు. బిజెపి నేతల వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బిజెపి ఎన్ని కుట్రలు చేసిన తెలంగాణ ప్రజలంతా కేసిఆర్ వెంటనే ఉన్నారని స్పష్టం చేశారు. ఇలాంటి చిల్లర ప్రయత్నాలకు కేసిఆర్ బెదిరే నాయకుడు కాదని, ఎంతో మందితో పోరాడి తెలంగాణ సాధించిన ఫైటర్ అని గుర్తు చేశారు. బిజెపి నాయకులు చిల్లర వేశాలు ఇప్పటికైనా ఆపుకుంటే రాభోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ధర్మారెడ్డి తేల్చిచెప్పారు.



## బిజెపి ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం



**పరకాల, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా పరకాల పట్టణంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను బిజెని నేతలు దగ్ధం చేశారు. మంగళవారం పట్టణంలోని బస్టాండ్ కూడలి వద్ద పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దగ్ధం చేసిన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ ప్రజాప్రతినిధిగా ప్రజల్లోకి వెళ్లడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగాన్ని పక్కనపెట్టి టిఆర్ఎస్ పార్టీ అధినేత ఇతర పార్టీల నేతలను భయపెట్టాలని చూస్తున్నారని అన్నారు.

బండి సంజయ్‌ను టిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.అవినీతి కుటుంబ పాలనపె వ్యతిరేకతతో రాష్ట్ర నలుమూలల నుంచి బిజెపికి లభిస్తున్నభారీ మద్దతును చూసి టిఆర్ఎస్ ఆందోళన చెందుతున్నార అన్నారు. ప్రజాస్వామ్యయుతంగా పోరాడి వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్‌ను తుడిచిపెట్టేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పుట్ట రవీందర్,జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, నాయకులు నారాయణదాసు, గాజుల నిరంజన్, నరేష్, బాలాజీ, మురళి, రంజిత్, రాజేందర్, ఆకుల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ కోసం మీసేవా కేంద్రాల్లో దరఖాస్తులు

### నడికూడ ఎంపిడీఓ రాజేంద్రప్రసాద్

**నడికూడ,ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలను వినియోగించుకోవాలని నడికూడ ఎంపిడొఓ రాజేంద్రప్రసాద్ తెలిపారు.వృద్యాప్య పెన్షన్ కోసం 57 సంవత్స రాలు నిండిన వారు మీసేవా కేంద్రాల్లో అప్లై చేసుకోవాలన్నారు.వృద్యాప్య పెన్షన్ తో పాటు వితంతు,ఒంటరి మహిళా,బీడి పెన్షన్,వికలాంగుల పెన్షన్ కు కూడా అప్లై చేసుకోవాలని తెలిపారు.

# 25న కేయూ 22వ స్నాతకోత్సవం




**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
కేయూ 22వ స్నాతకోత్సవం ఈనెల 25న విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరుగుతుందని మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేయూ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్,కేయూ ఛాన్సలర్ డాక్టర్ తమిళిసై సౌందర్యరాజన్ వస్తున్నారని తెలిపారు. స్నాతకోత్సవంలో కీలకోపన్యాసం ఆచార్య సందీప్‌శర్మ భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రిసెర్చ్ బోర్డుసెక్రటరీ చేస్తారన్నారు. 2018, 2019సంవత్సరాలలో వివిధ ఫ్యాకల్టీలలో 56మందికి గవర్నర్ చేతుల మీదుగా పీహెచ్‌డి పట్టా ప్రధానం చేస్తున్నామని, కేయూలోని ఎనిమిది ఫ్యాకల్టీలలో 27విభాగాలలో కలుపుకుని 192మందికి 276గోల్డ్ మెడల్స్ ప్రధానం చేస్తామన్నారు. 22వ స్నాతకోత్సవంలో భాగంగా ఐదుగురితో ఏర్పాటు చేసిన ప్రిపరేటరీ కమిటీతో పాటు 11వివిధ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. పీహెచ్‌డీ గోల్డ్‌మెడల్ పొందు విద్యార్థులు తమవెంట ఒక కుటుంబ సభ్యుని తెచ్చుకునేందుకు పాస్‌జారీ చేస్తున్నామని, 25వ తేదీ ఉదయం 7గంటల నుంచి 9గంటల మధ్య ఎస్‌డీఎల్‌సీఈ కాంప్లెక్స్‌లోని మహిళ ఇంజనీరింగ్ కాలేజీలో గోల్డ్‌మెడల్స్‌కు కౌంటర్‌లు ఏర్పాటు చేశామని, దీనిలో భాగంగా 15మంది గోల్డ్‌మెడల్ గ్రహీతలకు ఒక బ్యాచ్ చొప్పున ఇద్దరు టీచర్లకు బాధ్యత అప్పగించామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వెంకట్రామిరెడ్డి పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, జిల్లా ప్రజాసంబంధాల అధికారి ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# తండాలో ఘనంగా సీత్ల పండుగ



**శాయంపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
శాయంపేట మండలకేంద్రంలోని సూర్యానాయక్ తండాగ్రామంలో బంజారాల ఆరాధ్యదైవం సీత్ల పండుగను అఖిలభారత గిరిజన సమైక్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాలోతు లింగునాయక్ మాట్లాడుతూ సీత్ల భవాని అమ్మవారికి నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. తీజ్ పండుగను గురువారం నుంచి తొమ్మిది రోజుల పాటు యువతులు గోధుమనారును పెంచి తొమ్మిదవ రోజు తీజ్ బతుకమ్మను నిమజ్జనం చేస్తారని తెలిపారు. ఈ కార్యరకమంలో బానోతు సక్రు, మొగిలి, ఏఐటీఎఫ్ రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెర్ మాలోతు లింగునాయక్, మాలోతు వసూరాం, మాలోతు రామన్, మాలోతు రాజునాయక్, రమేష్; సదర్లాల్ తదితరులు పాల్గొన్నారు.

# జాబితాలో ఉన్న వారికి పరిహారం అందుతుంది

## తహశీల్దార్ తిప్పర్తి శ్రీనివాస రావు

**కాటారం, ఆగష్టు 23, ప్రభాతవార్త**
ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల గోదావిర వరదలు రావడంతో దామెరకుంట మరియు ఇతర గ్రామాలలో గల వరద బాధితులు మొత్తం 377లబ్దిదారుల జాబితాను జిల్లా కలెక్టర్‌కు సమర్పించినట్లు కాటారం తహశీల్దార్ తిప్పర్తి శ్రీనివాస రావు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. కలెక్టర్ నుండి సంబంధిత రాష్ట్ర అధికారులకు పంపించినట్లు వారు తెలిపారు. కాగా ఇట్టి జాబితాలో సుమారు 177మంది యొక్క బ్యాంక్ ఖాతా మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్ సరిగా లేవని తిరిగి మళ్లీ పంపినట్లు, కానీ ఇట్టి జాబితాలో 114మంది లబ్దిదారుల యొక్క బ్యాంక్ ఖాతా మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్‌లు సరిగానే ఉన్నవి కానీ వీరికి ఎలాంటి రూపాయలు జమ చేయలేదని, సరియగు వివరణ ఇవ్వలేదని మిగిలిన 63మంది లబ్దిదారుల యొక్క బ్యాంక్ ఖాతా నెంబర్‌లు మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్‌లు సరి చేసి మరల పంపినట్లు తహశీల్దార్ తెలిపారు. కావున జాబితాలో ఉన్న వారందరికీ పరిహారం అందుతుందని తహశీల్దార్ శ్రీనివాస రావు తెలిపారు.

# ఆర్ట్స్ కళాశాలలో ఇంజనీరింగ్ కౌన్సిలింగ్ ప్రారంభం



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
రాష్ట్రవ్యాప్తంగా 2022-23 విద్యాసంవత్సరానికి గాను 23వ తేదీ నుంచి 29వ తేదీ వరకు నిర్వహించు ఇంజనీరింగ్‌కౌన్సిలింగ్‌ను ఆర్ట్స్ అండ్ సైన్స్ కళ్ళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ కౌన్సిలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులకు కళాశాలలో అన్ని వసతులును ఏర్పాటు చేశామని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నిచర్యలు తీసుకున్నామని ఆయన అన్నారు. విద్యార్థులు కౌన్సిలింగ్ సెంటర్‌లో ఒరిజనల్ సర్టిఫికెట్లు చూపించి ఇందులో ముఖ్యంగా స్టడీ సర్టిఫికెట్లు, కులధ్రువీకరణ, ఎంసెట్ ఉత్తీర్ణత సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, సంబంధిత సర్టిఫికెట్లు వెంట తెచ్చుకోవాలని అన్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పత్రాన్ని విద్యార్థినికి అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సహాయక రిజిష్టర్ కిష్టయ్య, కౌన్సిలింగ్ నిర్వహణ అధికారులు డాక్టర్ అంజన్‌రావు, డాక్టర్ నేహాద పర్వీన్, గిరిప్రసాద్, రెహమాన్, సుధీర్, చందర్, సదాశివ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఎవరికైనా ఉంటుంది

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాయరాకుల మొగిలి



**శాయంపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండిసంజయ్ అరెస్టుకు నిరసనగా శాయంపేట బీజేపీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. బీజేపీ నాయకులపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా లాఠీచార్జి చేసి కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం శాయంపేట మండలకేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తంచేశారు. ఈకార్యక్రమానికి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఎవరికైనా ఉంటుందన్నారు. హోంమంత్రి నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలన్నారు. ట్విట్టర్‌లలో కేటీఆర్ ప్రజలను రెచ్చగొట్టడం సరికాదన్నారు. దమ్ముంటే ప్రజా క్షేత్రంలో కొట్లాడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చ కార్యదర్శి ఉప్పురాజు, కిసాన్‌మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు కానుగుల నాగరాజు, మండల ఉపాధ్యక్షుడు నోటంకి మురళి, సోషల్‌మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్‌రెడ్డి, సీనియర్ నాయకులు బాసని విద్యాసాగర్, బూత్ అధ్యక్షులు మేకల సుమన్, బసాని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి రూ.లక్ష ఎల్‌ఓసీ అందచేత

**బచ్చన్నపేట, ఆగస్టు23, ప్రభాతవార్త:**
మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎం.రజిత భర్త ఎం.ప్రభాకర్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా వారి కుటుంబం పేదకుటుంబం కావడంతో వారి బంధువులు టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరన్‌కుమార్‌ను సంప్రదించి విషయం తెలుపగా వెంటనే స్పందించిన కిరణ్‌కుమార్ లక్ష రూపాయలు ఎల్‌వోసి మంజూరు చేయించి బాధిత కుటుంబానికి అందచేశారు. సీఎం కేసీఆర్‌కు, టీఆర్ఎస్ రాష్ట్రనాయకులు నాగపురికిరణ్‌కుమార్‌కు రుణపడి ఉంటామని వారు తెలిపారు.






# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
కేయూ మానవీయ శాస్త్ర విభాగంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలన విభాగ అధిపతి ఆచార్య యాదగిరిరావు, బోర్డ్ ఆఫ్ ఛైర్‌పర్సన్ డాక్టర్ పి.శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రో గ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎ.సాంబశివరావు, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ ఉమాశంకర్ ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో ఆచార్య పేర్వారం జయంతి



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
కేయూ తెలుగు విభాగం పూర్వ ఆచార్యులు, పొట్టిశ్రీరాములు తెలంగాణ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్యపేర్వారం జగన్నాథం 88వ జయంతి వేడుకలను కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య పేర్వారం జగన్నాథం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆచార్య పేర్వారం గొప్ప సాహిత్యవేత్త అని, తెలంగాణ ఉద్యమం సాహిత్య కిరీటం అని, ఉన్నతభావాలు గల ప్రగతిశీల పరిపాలకుడు అని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో ఆచార్య పేర్వారం జగన్నాథం కుమారులు డాక్టర్ శంకర్రావు, డాక్టర్ శ్రీనాథ్, కళాశాల ఏఆర్.కిష్టయ్య, అధ్యాపకులు డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ లింగయ్య, డాక్టర్ రమేష్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ ఫణి, ఫిరోజ్, ప్రణీత, మందశ్రీనివాస్, కొమురయ్య పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం



**శాయంపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
మండలకేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పెంబర్తి భరత్‌చంద్ర ఆధ్వర్యంలో మండలంలోని అన్ని విద్యాసంస్థలు బంద్ చేయించడం జరిగింది.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల రాజస్థాన్‌లో ఒక ఉపాధ్యాయుడి చేతిలో విద్యార్థిబలైన సంఘటనను నిరసిస్తూ మంగళవారం విద్యాసంస్థలను బంద్ చేయించడం జరిగిందన్నారు. రాజస్థాన్ ప్రభుత్వం ఉపాధ్యాయునిపై ఇప్పటికీ ఎలాంటి చర్య తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా సదరు ఉపాధ్యాయునిపై చర్యతీసుకుని శిక్షించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్రనాయకులు మస్కెసదయ్య, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముక్కెర ముఖేష్,కుమార్, అజయ్, పవన్ పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి



చెన్నారావుపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త

పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని నోడల్ అధికారి సృజన్‌తేజా అన్నారు. మండలంలోని ఖాదర్‌పేట, చంద్రుతండా పాఠశాలలను మంగళవారం సందర్శించారు. ఆయా పాఠశాలల్లో రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. విద్యార్థులందరికి వారి యొక్క అభ్యాసన సామార్థ్యం ఎలా ఉందో తెలుసుకున్నారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలనిసూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలన్నారు. విద్యార్థుల అభ్యాసన సామార్థ్యాలు పెరిగేలా చూడాలన్నారు. కాగా తొలిమెట్టు కార్యక్రమంలో విద్యార్థులకు వారంలో ఐదు రోజులు బోధన ఒక రోజు మూల్యాంక జరిగేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పడిదెం కట్టస్వామి, వెంకటేశ్వర్లు, ఉమాశంకర్, నర్సయ్య, శౌరి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బిజెపి నాయకుల పరామర్శ



చెన్నారావుపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో బాదిత కుటుంబాన్ని బిజెపి నాయకులు మంగళవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన గౌండ్ల సంపత్(31) అనే వ్యక్తి ఇటీవలే కిడ్ని సంబందిత వ్యాదితో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి మధన్మోన్‌రావు బాదిత కుటుంబాన్నిపరామర్శించి తనవంతు సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందించి మనోధైర్యం కల్పించారు. వీరి వెంట ఆ పార్టీ నాయకులు వనపర్తి మల్లయ్య, నూకల కృష్ణ, మౌనిక్‌రెడ్డి, మేడి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

నర్సంపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త

ఇంద్రకుమార్ మేగ్వాల్ హత్యను నిరసిస్తూ నర్సంపేట నియోజకవర్గ విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. దళితరత్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ, మహాసజన సోషలిస్టు పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి కట్ల రాజశేఖర్ మాదిగల ఆధ్వర్యంలో అన్ని కళాశాలలను బంద్ చేసి భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయిన దళితులపై వివక్షత, అగ్రకుల దురహంకారం పోలేదనడానికి నిదర్శ ఇద్రకుమార్ మేగ్వాల్ హత్య అని వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి కఠిన చర్యలు అమలు చేయాలని డిమాండ్ చేవారు. ఈకార్యక్రమంలో బొట్ల నరేష్, గుర్రం అజయ్, దారావత్ సుభాష్, మాలోతు సంతోష్,సేవాలాల్, భూక్య కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## బయోమెట్రిక్ హాజరుకు ఉపాధ్యాయులు సిద్ధం కావాలి : ఎంఇవో



చెన్నారావుపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త

త్వరలో చేపట్టబోయే బయోమెట్రిక్ హాజరు శాతానికి ఉపాధ్యాయులు సన్నద్ధం కావాలని ఎంఇవో రత్నమాల అన్నారు. ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో త్వరలోనే బయోమెట్రిక్ విధానాన్ని తిరిగి కొనసాగనుంచనుంది. ఈ మేరకు పాఠశాలలో ఉన్న యంత్ర పరికరాలు నిరూపయోగంగా ఉండటంతో తిరిగి వాటిని మరమ్మత్తులు చేపట్టారు. స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో మంగళవారం వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో ఈ అంశంపై ఎంఇవో చర్చించారు. ఈ సందర్భంగా ఎంఇవో మాట్లాడుతూ ప్రభుత్వం బోధన, భోదనేతర సిబ్బందికి బయోమెట్రిక్ హాజరు శాతం ఉంటున్నందున ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి సాంకేతిక సమస్యలు ఏర్పడిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే నూతనంగా పాఠశాలల్లో చేరిన విద్యార్థులను చైల్డ్ ఇన్‌పోలో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అబాస్ మండల కోఆర్డినేటర్ రాజ్‌కుమార్, ఆయా పాఠశాలల హెచ్ఎం, ఉపాధ్యాయులు ఫ్లోరెన్స్, పాపమ్మ, రజిని, మోహన్‌రావు, సరళ, రజితరెడ్డి, భద్రయ్య, సురేందర్, కొమురయ్య, ఇంద్రయ్య, కట్టస్వామి, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## కార్మిక వర్గానికి అండగా తెలంగాణ ప్రభుత్వం

### ఏఐఎఫ్‌టియు(న్యూ) నుండి టిఆర్ఎస్‌కేవిలో చేరిక

నర్సంపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కార్మిక వర్గానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని అసంఘటిత కార్మిక రంగానికి బాసటగా ఉంటూ లేబర్ శాఖ ద్వారా అనేక సంక్షేమ పథకాలు కార్మిక కుటుంబాలకు చేరే విధంగా సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తుందని టిఆర్ఎస్‌కేవి రాష్ట్ర నాయకురాలు నల్లా భారతి, టిఆర్ఎస్‌కేవి జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. మంగళవారం నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికులు ఏఐఎఫ్‌టియు న్యూ నుండి టిఆర్ఎస్‌కేవి అనుబంధ సంఘం హమాలీ యూనియన్‌లో హమాలీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి లక్ష్మినారాయణ సీనియర్ నాయకులు రాఉష సహాయ కార్యదర్శి గుండెబోయిన కొమురయ్య ఆధ్వర్యంలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణ పేరుతో బడా కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగాచట్టాలను మార్పు చేస్తుందని దీనికి వ్యతిరేకంగా యావత్ కార్మిక వర్గం ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్‌కేవి జిల్లా నాయకులు పాలడుగుల రమేష్, అమాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వడిచర్ల శ్రీనివాస్, డివిజన్ ఉపాధ్యక్షుడు బొల్లం ప్రసాద్, కోశాధికారి గాండ్ల రాములు, డివిజన్ ఉపాధ్యక్షులు మంద మల్లయ్య, కడారి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి నాయకుల ఆందోళన.. అరెస్టు చేసిన పోలీసులు



నర్సంపేట, ఆగస్టు 23,ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ పట్టణంలోని వరంగల్ రోడ్డులో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించగా పోలీసులు వారిని అరెస్టు చేశారు. వరంగల్ రోడ్డు అమరవీరుల స్థూపం వద్ద రాస్తారోకో నిర్వహించి సీఎం కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారనే సమాచారం పోలీసులకు తెలువడంతో పట్టణ సిఐ పులి రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో దుగ్గొండి సిఐ సూర్యప్రసాద్‌తో పాటు సబ్‌డివిజన్ పోలీసులు అక్కడికి చేరుకున్నారు. కొద్ది సేపు రాస్తారోకో చేసిన అనంతరం వారిని అరెస్టు చేస్తున్న క్రమంలో కొంత మంది బిజెపి కార్యకర్తలు అమరవీరుల స్థూపం వైపు కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి యత్నించగా అడ్డుకొని పోలీస్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో బిఎపి నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నర్సింహరాములు పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, మండల పార్టీ అధ్యక్షుడు కొత్త శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా

నల్లబెల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త

గత 30 రోజులుగా వీఆర్ఏలు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నప్పటికి వారి సమస్యలు ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి పట్టవా అని వీఆర్ఏ జెఎసి మేకల రాజు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో సమ్మె శిభిరాన్ని ఏర్పాటు చేసుకున్న వీఆర్ఏలు వినూత్న రీతిలో చెవిలో పూవ్వు పెట్టుకొని ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఈ నెల 25న రిలే నిరాహార దీక్ష చేపట్టి 48 గంటలు పూర్తి చేసుకున్న అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పికెటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. వీఆర్ఏల కనీస వేతనం పెంపు, పిఆర్‌సి అమలు ఉద్యోగ భద్రతను ప్రభుత్వం వెంటనే ప్రకటించకపోయినట్లయితేనే అన్ని ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 26న వేల మంది వీఆర్ఏలతో సీసీ ఎల్ఏను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గండు ప్రవీణ్, కో చైర్మన్ సునిత, స్వర్ణలత, జవహార్, సాంబయ్య తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయ విచార చేపట్టాలి



నర్సంపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త

అశోక్‌నగర్ కస్తూర్భాగాంధీ గురుకుల విద్యార్థిని మౌనిక మనస్తాపానికి గురైన సంఘటనపై జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయ విచారణ చేపట్టాలని ఎబివిఎస్ఎఫ్, ఎఐఎస్ఎఫ్, పీడీఎస్‌యు సంఘాలు డిమాండ్ చేశారు. అనంతరం బొట్ల నరేష్,దిడ్డి ప్రార్థసారథి, నరేష్‌లు మనస్థాపానికి గురైనఅశోక్‌నగర్ కస్తూర్బా గాంధీ గురుకులానికి చెందిన మౌనికను నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. విద్యార్థిని నానా విధాలుగా దూషించిన వారిపై వెంటనే శాఖరపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, కార్తిక్, రమేష్ పాల్గొన్నారు

## వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేయాలి

దుగ్గొండి, ఆగస్టు 23, ప్రభాతవార్త

వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేయాలని వీఆర్ఏల సంఘం మండల శాఖ అధ్యక్షుడు తాళ్ల సారయ్య అన్నారు. మండల కేంద్రంలో వీఆర్ఏల నిరవదిక సమ్మె మంగళవారం నాటికి 30వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలన్నారు. శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. చాలిచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత 30 రోజుల నుండి నిరవదిక సమ్మె చేస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పర్లపల్లి రవీందర్, గై.నాగరాజు, కుమారస్వామి, రమేష్, మురళి, పాషా, సదానందం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి సర్పంచ్ కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలి

**అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు మంద చింటు**

*ములుగు టౌన్, ఆగష్టు 23, ప్రభాతవార్త*

మల్లంపల్లి మండల సాధన సమితి 28వ రోజు రిలే నిరహార దీక్షలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తమ మద్దతును తెలిపారు. అవ అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు మంద చింటు మాట్లాడుతూ మల్లంపల్లి సర్పంచ్ కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. చుట్టు పక్కల గ్రామాలతో పాటు మంగపేట రాజుపేట నుండి సైతం యువకులు మల్లంపల్లి మండల సాధన సమితి ఉద్యమానికి మద్దతు ఇచ్చాయని అన్నారు.స్థానిక సర్పంచ్ మాత్రం హామి ఇచ్చి నాలుగేళ్లు దాటినప్పటికీ మండలం పట్ల చిత్తశుద్ది లేకుండా ప్రవవర్తిస్తున్నారని అన్నారు.ఎంపెల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ మండలాన్ని ఏర్పాటు చేసేంత వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని వివిధ రూపాల్లో కొనసాగించడానికి సాధన సమితి సిద్దంగా ఉందని అన్నారు. తాళ్లపెల్లి రమేష్ మాట్లాడుతూ మండల హామి ఇచ్చిన సర్పంచ్ చంద కుమారస్వామి సాధన సమితి రిలే నిరాహార దీక్షలకు మద్దతు తెలుపకుండా నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నాడని అన్నారు. ఇదే టెంటును నాలుగు సంవత్సరాల క్రితం హామి ఇచ్చి గెలిచినప్పుడే వేస్తే మండలం ఎప్పుడో అయ్యేదని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కొంగరి సురేష్,మంద అరుణ్ కుమార్, లద్దునూరి రాజశేఖర్, తాళ్లపెల్లి రమేష్, లద్దూరి రాజు, ఎంపెల్లి రాజు, తాళ్లపెల్లి సాంబయ్య, రెంటాల దాసు, బొచ్చు సుశాంత్, రేణికుంట్ల చంద్రశేఖర్, సాధన సమితి నాయకులు ఈ కార్యక్రమంలో సాధన సమితి నాయకులు గోల్కొండ రాజు, కానుగంటి సతీష్, అనిల్ రెడ్డి, సంపత్, చందా రాము, బక్కి నాగరాజు, తోటకూరి శ్రీకాంత్, బాబుల్, జింక వేణు, మాచర్ల రాజు, అల్లపు రాజు, చిమ్మని నరేష్, గొట్టెముక్కుల రాకేష్ వర్మ, బలుగు గణేష్, దాసరి వెంకటేష్, నల్లెల రాజేష్. అఖిల పక్ష నాయకులు ల్యాద శ్యామ్‌రావు, చిట్టి రెడ్డి రాంరెడ్డి, గోల్కొండ రవి తదితరులు పాల్గొన్నారు.




# అధికార పార్టీకి పోలీస్‌శాఖ వత్తాసు పలుకుతుంది

**-- బిజేపీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి**

*ములుగు టౌన్, ఆగష్టు 23, ప్రభాతవార్త*

బిజేపీ నాయకుల పైన టిఆర్ఎస్ గుండాలు చేస్తున్న భౌతిక దాడులకు నిరసనగా ములుగు జిల్లా దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామనే అక్కసుతోనే బిజెపి నాయకులపైన, కార్యకర్తల పైన దాడులు చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపీ రాష్ట్ర నాయకులు తక్కలపెల్లి దేవేందర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు నగరపు రమేష్, గాజుల కృష్ణ, గిరిజన మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణయ్య, జిల్లా అధికార ప్రతినిధి దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి,ములుగు మండల అధ్యక్షులు ఇమ్మడి రాకేష్ యాదవ్, వెంకటాపూర్ మండల అధ్యక్షులు భూక్య జవహర్ నాయక్, యువ మోర్చ అధ్యక్షులు కొత్త సురేందర్, సిరికొండ బలరాం, బానాల రాజు తదితరులు పాల్గొన్నారు.



# అగ్రకుల ఉపాధ్యాయుడి తీరును ఖండించాలి

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నర్సింగరావు మాదిగ**

*కన్నాయిగూడెం, ఆగష్టు 23, ప్రభాతవార్త :*

రాజస్థాన్ రాష్ట్రంలోని శిశుమందిర్ ప్రైవేటు స్కూల్‌లో చదువుకుంటున్న దళిత విద్యార్థికి చావుకు కారకుడైన అగ్రకుల దురహంకార ఉపాధ్యాయుడిని తీరును ప్రతి ఒక్కరు ఖండించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వాసంపల్లి నరసింగరావు అన్నారు. రాజస్థాన్ రాష్ట్రంలోని శిశుమందిర్ పాఠశాలలో చదువుతున్న దళిత విద్యార్థి ఇంద్రకుమార్ మెఘవాల్ కుండలో నీళ్లు తాగాడని అగ్రకుల దురహంకార ఉపాధ్యాయుడు విచక్షణ రహితంగా కొట్టి అతని చావుకు కారకుడయ్యాడని తెలిపారు. అందుకు నిరసనగా మండంలోని అన్ని పాఠశాలలు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం బంద్ పాటించారు. ఈ సందరాభ్న్ని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుర్రేవుల జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొంచర్ల ప్రశాంత్ మాదిగ, మధూకర్ మాదిగ, రాకేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# బీరెల్లి పాఠశాలలో ఉపాధ్యాయుడి ధాతృత్వం

*తాడ్వాయి, ఆగష్టు 23, ప్రభాతవార్త :*

ఎస్టీయు తాడ్వాయి మండల శాఖ ఆధ్వర్యంలో బీరెల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు అబ్బర్ల సత్తయ్య విద్యార్థులకు తన సొంత ఖర్చులతో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు నోట్ పుస్తకాలు, పెన్నులు, రికార్డు బుక్కులు అందజేసి తన దాతృత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన వహించగా ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీరెల్లి పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు తమ స్వంత ఖర్చులతో స్టేషనరీ అందించడం అభినందనీయమని తెలిపారు. ఉపాధ్యాయులు బోధనలోనే కాకుండా సామాజిక సేవలో ముందుంటున్నారని ఆయన తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులు ఇచ్చే ప్రోత్సాహంతో మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి శిరుప సతీష కుమార్, రాష్ట్ర కార్యదర్శి సోలం క్రిష్ణయ్య, మండల శాఖ అధ్యక్షులు సల్లూరి రమేష్ బాబు, ప్రధానకార్యదర్శి సతీష్ కుమార్, ఏటూరునాగారం మండల అధ్యక్ష ప్రధానకార్యదర్శి మంచర్ల వీరభద్రం, వాంకుడోతు రాంబాబు, ఉపాధ్యాయులు తిరునగరి నరేందర్, బడుగు రాజు, బత్తుల సతీష , బోయిన రాజయ్య, ఎమ్డీ. అబ్దుల్ రహీం, కవిత విద్యార్థులు పాల్గొన్నారు.



# మర్రిగడ్డలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

*చందుర్తి, ప్రభాతవార్త :*

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో కరీంనగర్ మెడికోవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచి నేతికుంట జలపతి ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జలపతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో కార్పోరేట్ వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. నిరుపేదలకు కార్పోరేట్ వైద్యం అందించడం పట్ల ఆసుపత్రి నిర్వాహకులను అభినందించారు. మెడికవర్ ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో వివిధ రకాల టెస్టులను నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.

# ములుగు వార్త

# ధరల భారం సామాన్యులపై మోపుతున్నారు

**సిపిఐ రాష్ట్రకార్యవర్గసభ్యులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్**

*వెంకటాపురం(నూగూరు),ఆగష్టు23,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో జిల్లా సిపిఐ రెండోవ జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సిపిఐ రాష్టకర్యవర్గ సభ్యుడు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిధిగా హాజరుఅయ్యారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్రంలో బిజేపి అధికారంలోకి వచ్చిననాటి నుండి పెద్దలకు సంపదను దోచిపెడుతూ మద్యతరగతి ప్రజల మీద భారం మోపుతుంది అని ధరలు అధికంగా పెంపుదల చేసి సామాన్యుల నడ్డి విరుస్తుంది ములుగు జిల్లా వెనుకబడ్డ జిల్లా కావునా ప్రత్యేక నిధులు కేటాయించాలని అదేకాక బయ్యారంలో ఉక్కు పరిశ్రమ,ఖాజీపేటలో కోజ్ పరిశ్రమ రావాలని విభన హామీలు పూర్తి అమలు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.అనంతరం ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లిఖార్జున్ మాట్లాడుతూ స్దానిక సమస్యలపై పార్టీ ఎప్పటికి అపుడు పోరాడుతున్నాం అని రాబోయేకాలంలో మరింత కలిసికట్టుగా పనిచేయడంతోపాటు పార్టీని బలోపేతం చేస్తాం అన్నారు ఈకార్యక్రమంలో అచంట ప్రసాద్,రవీందర్,రామకృష్ణ,ముత్యాల రాజు,బండి నర్సయ్య,సామ రమ,ప్రమీల తదితరులు పాల్గోన్నారు.




# ఏఎన్ఎస్ దీక్షలు ప్రారంభం

*వెంకటాపురం(నూగూరు),ఆగష్టు23,ప్రభాతవార్త:*

ఆదివాసీ నవనిర్మాణసేన(ఏఎన్ఎస్) అద్వర్యంలో రిలేనిరహార దీక్షలను మంగళవారంనాడు ప్రారంభించారు.ఈదీక్షల ప్రారంభాన్ని ఏటిఎఫ్ రాష్ట్రప్రచార కార్యదర్శి సభకనాగరాజు,సవులం పుల్లారావు,సీనియర్ ఉపాద్యయులు వాసం లక్ష్మయ్య చేతుల మీదుగా ప్రారంభించారు ఈసందర్భంగా ఏఎన్ఎస్ వ్యవస్దాకులు కోర్సా నర్సింహామూర్తి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో గిరిజనులకు అందాల్సిన ఫలాలు అందడంలేదని చట్టానికి విరుద్దంగా ఇక్కడ పనులు కోనసాగుతున్నాయి చట్టానికి రక్షించాల్సి అధికారులు కోమ్ముకాస్తున్నారు అని ఇదిలా ఉంటే కేంద్రప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు కోమ్ముకాస్తు నూతన అటవీ చట్టాన్ని తెచ్చింది అని ఏజేన్సీలోని వలుస గరిజనేతరుల అక్రమ నిర్మాణాలను కుల్చివేయాలని అయన డిమాండ్‌చేశారు చట్టం అమలు స క్రమంగా జరిగేంత వరకు అందోళన కోనసాగిస్తాం అన్నారు ఈకార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు,పోలెబోయిన భార్గవ్,చెలె రాజేష్,రాంబాబు,పోతురాజు,మహేష్ తదితరులు నాల్గోన్నారు



# నకిలి పత్రాలతో బీమా సొమ్ము స్వాహా

## నిందితులను అరెస్టు చేసిన పోలీసులు... నగదు, వాహనాలు స్వాధీనం



**నల్లబెల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త**

అక్రమార్గంలో వెళ్లి అతి తొందరగా ధనార్జన పొందడంతో పాటు విలాసవంతమైన జీవితాన్ని కొనసాగించాలనే దురుద్దేశంతో ఓ వ్యక్తి కొంత మందిని ఏజెంట్లుగా తయారు చేసి నకిలీ భీమా పత్రాలతో సొమ్ము చేసుకొని పోలీసులకు చిక్కిన సంఘటన ఇటీవల చోటుచేసుకుంది. ఈ నిందితులను మంగళవారం అరెస్టు చేసి లక్ష రూపాయల నగదుతో పాటు నకిలీ బీమా పత్రాలు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు అదనపు డీసీపీ వైభవ్ గైక్వాయిడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన పుప్పాల రాము గత కొంత కాలంగా అనారోగ్యవంతులను గుర్తించి వారి కుటుంబ సభ్యులకు భీమా ఆశ చూపించడంతో నకిలీ ఆరోగ్య పత్రాలు, ఆధార్‌కార్డులతో ఇన్సురెన్స్ పత్రాలను నిపండంతో పాటు ఆ భీమా డబ్బులు కట్టి దానిపై వ్యక్తి మరణించిన అనంతరం వచ్చే బీమా రూపాయలలో బీమా సొమ్ములో 80 శాతం కాజేసి 20 శాతం బాదిత కుటుంబానికి అందజేసే కార్యక్రమాన్ని సజావుగా కొనసాగిస్తున్నాడు. మరికొన్ని చోట్ల తానే బీమా ప్రీమియం సొమ్ము కట్టి చనిపోయిన బాదిత కుటుంబాలతో సంతకాలు చేయించుకొని ఆ మొత్తం డబ్బులు స్వాధీనం చేసుకున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇదే గ్రామంతో పాటు జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన వ్యక్తులను తన కింద ఏజెంట్లుగా చిట్యాల శ్రీకాంత్, గన్నారపు మహేందర్, వైనాల పవన్, అడ్డరాజు, మడిపెల్లి వెంకటరాజం, హైదరాబాద్‌కు చెందిన జి.మల్లేష్, వెంకట్‌రావులను కొనసాగించాడు. విశ్వసనీయ సమాచారంతో టాస్క్‌ఫోర్సు పోలీసులు స్థానిక పోలీసులు ఈ నిందితులను అరెస్ట్ చేసి నగదుతో పాటు నకిలీ బీమాపత్రాలు, వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు అదనపు డీసీపీ పేర్కొన్నారు. మరికొంత మందివ్యక్తులు గండు శ్రీనివాస్, ఇస్లావత్ శ్యామ్, ఎండి.రఫి, దూడెల రాకేష్, చిట్యాల సురేష్, గండు మహేందర్, కానుగంటి సుమన్, ఇస్లావత్ రాజ్‌కుమార్, భూక్య భాస్కర్, శంకర్‌లు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రధాన నిందితుడైన పుప్పాల రాము, చిట్యాల శ్రీకాంత్ ఈ ఇరువురు ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో పాటు ఇరువురు బీమా కంపెనీలలో ఏజెంట్లుగా పనిచేసే వారు బీమా కంపెనీ వాల్లు ఇచ్చే ఆదాయం సరిపోకపోవడంతో ఇది గమణించిన ఈ నిందితులు పాలసీదారులు క్లయిమ్ చేసే సొమ్మును కాజేసే విధంగా ప్రణాళికను రూపొందించుకొని ఇందులో భాగంగానే ఈ నిందితులు గ్రామాల వారిగా ఏజెంట్లను నియమించుకొని క్యాన్సర్ ఇతర దీర్ఘకాలిక వ్యాదితో బాపడుతున్న వృద్దులను గుర్తించి వారి కుటుంబ సభ్యులు ఈ ముఠాసభ్యులు ఒప్పందం కుదుర్చుకొని సదరు వ్యాది గ్రస్తుడి ఆధార్, పాన్‌కార్డులను తీసుకొని బీమా సంస్థల నిబంధనలకు అనుగుణంగా వయస్సును సవరించి నకిలీ ఆధార్‌కార్డు, పాన్‌కార్డులను సృష్టించి వాటి ద్వారా వ్యాదిగ్రస్తులు మరణించడంతో వారిపై పెద్ద మొత్తంలో పాలసీ డబ్బులను కుటుంబ సభ్యుల ద్వారా సంతకాలు చేయించుకొని కాజేయడమే గాక బాదితులకు తృణపాయంగా 20శాతం సొమ్మును అందజేసేవారని ఇది గమణించిన విశసనీయమైన వ్యక్తులు, టాస్క్‌ఫోర్సు రుపోలీస్ అధికారులు సమాచారం అందజేయడంతో రంగంలోకి దిగిన అధికారులు నిందితులను అరెస్టు చేసి స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ తెలియజేశారు. ఈ ముఠాను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన టాస్క్‌ఫోర్సు ఏసిపి జితేందర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు నరేష్‌కుమార్, వెంకటేశ్వర్లు, నల్లబెల్లి ఎస్ఐ నార్లాపురం రాజారాం, టాస్క్‌ఫోర్సు సిబ్బంది, హెడ్‌కానిస్టేబుల్లు, శ్యామ్‌సుందర్, అవోక్, స్వర్ణలత, కానిస్టేబుల్లు, సృజన్, శ్రావణ్, నాగరాజు, సురేష్, నవీన్, శ్యామ్, శ్రీనివాస్‌లను డీసీపీ అభినందించారు.





# దళితబంధుకు కృతజ్ఞతగా బియ్యం పంపిణి

## ఓ లబ్దిదారుడి వినూత్న ప్రయోగం



**గూడూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం దళితుల ఆర్థిక స్వావలంబన కొరకు అమలు చేస్తున్న దళితబంధు పథకం ద్వారా లబ్ధి పొందిన ఓ లబ్దిదారుడు వినూత్న పద్దతిలో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసాడు. ఈ సంఘటన గూడూరు మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన టిఆర్ఎస్ నాయకుడు బోడ ఎల్లయ్య దళితబంధు పథకం కింద ఈ సంవత్సరం లబ్ధి పొందాడు. ప్రభుత్వం అందించిన ఆర్థికసాయంతో ట్రాక్టర్ ఖరీదు చేసి ఉపాధి కొరకు ఉపయోగిస్తున్నాడు. దళితబంధు పథకం ద్వారా తన కుటుంబాన్ని ఆదుకున్న ప్రభుత్వానికి, సహకరించిన ఎమ్మెల్యేకు సామాజిక సేవ రూపంలో కృతజ్ఞతలు తెలిపాడు. నాలుగు క్వింటాళ్ల బియ్యం ఖరీదు చేసి 40 మందికి వాటిని ఉచితంగా పంపిణి చేసాడు. వీటితో పాటు కూరగాయలు కూడా అందజేసాడు. ఈమేరకు మంగళవారం గూడూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహిసల్దార్ అశోక్‌కుమార్, ఎస్ఐ సతీష్‌గౌడ్ చేతుల మీదుగా ఈ బియ్యాన్ని నిరుపేద కుటుంబాలకు అందించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబంధు పథకం అనేక నిరుపేద దళిత కుటుంబాల్లో వెలుగులు నింపిందని ఈ సందర్భంగా ఎల్లయ్య తన ఆనందాన్ని వ్యక్తం చేసాడు. ఈ కార్యక్రమంలో పలువురు ఎస్సీ కాలనీవాసులు పాల్గొన్నారు.

# జ్యోతిబాపూలే గురుకులంలో ఇద్దరికి కోవిడ్

**గూడూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త**

మండలంలోని మర్రిమిట్ట శివారులో నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతిబాపూలే బిసి బాలికల గురుకులంలో ఇద్దరు విద్యార్థినులు కోవిడ్ బారిన పడినట్లు వైద్యాధికారులు గుర్తించారు. మండలంలోని అయోధ్యాపురం పిహెచ్‌సి ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకులం బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న క్రమంలో 48 మంది బాలికలు దగ్గు, జలుబు, జ్వరంతో భాధపడుతున్నట్లు గుర్తించి వారికి కోవిడ్ టెస్టులు కూడా చేయగా అందులో ఇద్దరికి పాజిటివ్ వచ్చిందని వైద్యాధికారి సాయినాథ్ తెలిపారు. మిగతా పిల్లలకు జలుబు నివారణ కొరకు మందులు పంపిణి చేయడం జరిగిందని తెలిపారు. వైద్య శిబిరం అనంతరం గురుకులంలోని వంట గదులను, స్టోర్‌రూంను, పరిసరాలను పరిశీలించి పలు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. ఆ తర్వాత కోబల్‌తండాను సందర్శించి అక్కడ కూడా వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా కోవిడ్ బారిన పడిన బాలికలను వారి తల్లిదండ్రులకు సమాచారమిచ్చి ఇంటికి పంపించినట్లు ప్రిన్సిపాల్ శ్వేత తెలిపారు. వైద్యశిబిరంలో హెచ్ఇఓ లోక్యా, హెచ్ఎ సర్దార్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఆంజనేయస్వామి దేవాలయంలో మంత్రి పూజలు



**దేవరుప్పుల, ఆగస్టు23, ప్రభాతవార్త:**

దేవరుప్పుల మండలం పొట్టిగుట్ట తండా పరిధిలోని దేవునిగుట్ట తండా గ్రామంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి ఆంజనేయస్వామి గుడిలో పూజలు చేశారు. ప్రజలతో కలిసి విగ్రహాన్ని ప్రతిష్టింపచేశారు. అనంతరం గ్రామస్థులతో కలిసి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి పాటు పడుతున్నామని చెప్పారు. దేశంలో ఎక్కడలేని విధంగా సీఎం కేసీఆర్ దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు.

# త్రిపుల్ ఐటీకి ఎంపికైన కూనూరు విద్యార్థిని




**జఫర్‌గడ్, ఆగస్టు23, ప్రభాతవార్త:**

మండలంలోని కూనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నల్లబెట్ల రమ్యకు ట్రిపుల్ ఐటీ మొదటి జాబితాలో సీటు సాధించిందని పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈసందర్భంగా రమ్యను వారి తల్లిదండ్రులను ఉపాధ్యాయల సమక్షంలో అభినందనలు తెలిపారు. ప్రతీ సంవత్సరం ఈపాఠశాల నుంచి క్రమం తప్పకుండా ట్రిపుల్ ఐటీ బాసరలో సీటు సాధించడం పాఠశాలకు గర్వకారణమని అన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో పది జీపీఏ సాధించిన రమ్య ట్రిపుల్ ఐటీ సీటు సాధించడం పట్ల సర్పంచ్‌కుమార్, ఎంపీటీసీ సంధ్య, ఎస్ఎంసీ చైర్మన్ ఎల్లాచారి హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్‌బాబు, చంద్రమోహన్, రవి, గిరిజ, ప్రభాకర్, అనిల్, సిరాజ్, వేణు పాల్గొన్నారు.

# బాసరా త్రిపుల్ ఐటికి గురిజాల విద్యార్థులు

## విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు




**నర్సంపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త**

కష్టపడి చదివితే అనుకున్న గమ్యం చేరవచ్చని నర్సంపేట మండలం గురిజాల జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు మరోసారి రుజువు చేశారని గ్రామ సర్పంచ్ గొడిశాల మమత సదానందం అన్నారు. పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు బాసరాలో త్రిపుల్ ఐటికి ఎంపికకావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు సీట్లు సాధించిన గర్నపెల్లి స్ఫూర్తి, వక్కంటి నిత్యశ్రీ, పత్రి సింధు ప్రియకు పుష్పగుచ్చాలు శాలువాలతో అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామచందర్‌రావు, ఎంపిటిసి శ్రీలత, ఎస్ఎంసి చైర్మన్ మడిపెద్ది రాములు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

**ఎలాంటి రక్షణ ఏర్పాట్లు లేవు, ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిదులు..**



*నడికూడ,ప్రభాతవార్త:*

వ్యవసాయ బావులు వద్ద కంచె లేని ట్రాన్స్ ఫార్మర్లతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతులు వ్యవసాయ పనులు చేయాలంటేనే బయ పడుతున్నారు.రైతులు రైతు కూలీలు ప్రమాదపు అంచున పనులు చేస్తున్నారు. నడికూడ మండల పరిదిలో ఎక్కడా చూసినా వ్యవసాయ బావుల వద్ద ఉన్న ట్రాన్స్ ఫార్మర్లకు రక్షణ ఏర్పాట్లు కనిపించడం లేదు.ఎపుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో పనులు సాగిస్తున్నారు.మూగ జీవాలకు సైతం ప్రమాదాలు జరుగుతున్నాయి.ఇలాంటి ట్రాన్స్ ఫార్మర్లతో ప్రమాదాలు జరుగుతున్నా విద్యుత్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజాప్రతినిదులు కూడా ఏ మాత్రం పట్టించుకోవడం లేదని అంటున్నారు.వ్యవసాయ భూముల్లో అక్కడక్కడా ఫోల్స్ వంగి ఉండడంతో తీగలు కూడా కిందకు తాకే విదంగా ఉన్నాయి. ఎప్పటికపుడు పర్యవేక్షించాల్సిన అదికారులు నిర్లక్ష్యంగా ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని రైతులు ఆరో పిస్తున్నారు.. ట్రాన్స్ పార్మర్ల ప్రమాదం వల్ల నడికూడ మండలంలో దుక్కి టెద్దులు చనిపోయిన ఘటనలు ఉన్నాయి.లక్షలు వ్యచ్చించి కొనుగోలు చేసి వ్యవసాయ పనులకు ఉపయోగపడే దుక్కిటెద్దు చనిపోతే రైతు కుటుంబ సభ్యున్ని కోల్పోయినట్టు ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అదికారులు పట్టించుకోని ప్రమాదాలు జరగకుండా వ్యవసాయ బూముల ట్రాన్స్ ఫార్మర్లకు రక్షణ ఏర్పాట్లు చేయాలని రైతులు కోరుతున్నారు. అధికారులు పట్టించుకోని ప్రమాదాలు జరగకుండా చూడాలి-జయసాగర్ కంతా త్మకూర్ నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామ మంచి నీటి బావికి సంబందించిన ట్రాన్స్ పార్మర్‌కు ఎలాంటి రక్షణ ఏర్పాట్లు లేకపోవడంతో ప్రమాదకరంగా ఉంది.ఈ సమస్యపై అదికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదు దారి పక్కనే ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉంది ఆదికారులు ప్రజాప్రతినిదులు పట్టించుకోని వ్యవసాయ బావుల వద్ద ఉన్న ట్రాన్స్ ఫార్మర్లకు కంచె నిర్మించి ప్రమాదం జరగకుండా చూడాలి.

# ఐకమత్యంతో కదులుదాం కార్మిక చట్టాలు కాపాడుకుందాం

*మామునూర్, ఆగష్టు 23, ప్రభాతవార్త*

తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జిల్లా అద్యక్షుడు ఎండీ సాధిక్ ఆధ్వర్యంలో జిల్లా అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి గిన్నారపు మహేందర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామిలు హాజరై మాట్లాడుతూ కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ రూపొందించిన కేంద్ర ప్రభుత్వం వాటిని అమలు చేయుటకు ఈ నెలలో ఆగస్టు 25, 26తారీకులలో తిరుపతిలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక మంత్రులతో, కార్మికశాఖ అధికారులతో వర్క్‌షాప్ ఏర్పాటు చేయనుంది కాబట్టి ఆ యొక్క సమావేశాన్ని త్రిపి ఘటించాలని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. వందలాది కార్మిక వర్గం సాధించుకున్న హక్కులను, రక్షణ చట్టాలను రద్దుచేసి దోపిడి వర్గాలకు అనుకూలంగా చట్టాలను తీసుకురావడం కోసం నాటి బీజేపి ప్రభుత్వం పాటుపడుతూన్నది. ఈ ప్రమాదాన్ని గుర్తించి దీనికి వ్యతి రేఖంగో సమైక్యంగా ఉద్యమించాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. దేశానికి స్వతంత్రం రాకపూర్వమే 1926లో ట్రేడ్ యూనియన్ యాక్ట్ వచ్చింది. భారత కార్మిక వర్గం సంఘాలు ఏర్పాటుతో అనేక విజయాలు సాధించింది. నేడు దాదాపు 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక హక్కులు హరించి కార్మికులకు బానిసలుగా చేసే నిబందనలతో నాలుగు లేబర్ కోడ్లు తెచ్చినారు. దీంతో కనీస వేతనం వేతనాలు 8 గంటల పని, బోనస్ చట్టం, వర్క్‌మెన్ కాంపేన్సేషన్ యాక్ట్, అదనపు పనికి అదనపు వేతనం చట్టం, మహిళలకు ప్రసూతి సెలవు చట్టం, ఆరోగ్య పరిరక్షణ చట్టాలు అన్ని రద్దవుతాయి. దేశంలో నూతన ఆర్థిక విధానాలు అమలు జరిగిన తర్వాత చట్టాలు ఉన్నప్పటికీ ప్రభుత్వాలు అమలు జరపక పరిశ్రమ యజమానులకు అనుకూలంగా వ్యవహరించడం ద్వారా కార్మికులుచాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను అన్ని రాష్ట్రాల నుంచి జిల్లాల నుంచి మండల, గ్రామాల్లో ఉద్యమాన్ని కార్మిక నాయకులు ముందుండి కార్మికుల చట్టాలను కాపాడాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్‌లు గిన్నారపు రవి,రెనుమల శ్యామ్, దుప్పటి సాంబయ్య, బైరపాక కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యత కలిగిన కంపెనీ పేరుతో నగరంలో నకిలీ పైపుల దందా

**-మోసాలకు తెగబడుతున్న కొందరు వ్యాపారస్తులు**

*పోచమ్మమైదానం, ఆగష్టు 23, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ జిల్లాలో కొంతమంది సానిటరీ, ఎంటర్ ప్రైజెస్‌ల వ్యాపారస్తులు ఆశీర్వాద్ ప్రైవేట్ పైపుల కంపెనీ పేరుతో నగరంలో నకిలీ ఆశీర్వాద్ పైపులు విక్రయించి ఆ కంపెనీ పేరుతో వినియోగదారులకు నకిలీ పైపులను అమ్ముతున్నారని సదరు కంపెనీ యాజమాన్యనికి వినియోగదారుల నుంచి ఫిర్యాదు అందడంతో వరంగలన నగరంలోని డైమండ్ ఎంటర్‌ప్రైజెస్‌లో క్యూఆర్ కోడ్‌లలో తనిఖీలు చేయగా 45 నకిలీ పైపులు, లక్ష్మి నర్సింహా సానిటరీ దుకాణ సముదాయాల్లో 340 పైపులు బయటపడగా వీటి విలువ సుమారు రూ. 1,39,000/-లు కాగా, అసలైన ఆశీర్వాద్ పైపుల కంపెనీ పేరుతో నకిలీ పైపులను వ్యాపారస్తులు వినియోగదారులకు అమ్మినట్లుగా నిర్ధారణ జరిగిందని ఇట్టి దుకాణదారులపై ఆయా పరిధులలో పోలీస్‌స్టేషన్‌లలో ఆశీర్వాద్ కంపెనీ యాజమాన్యం తరుపున ఆ కెంపెనీ లీగల్ అథారిటీకి చెందిన ఏ.రాజేష్ కుమార్ ఉద్యోగి నకిలీ పైపులు అమ్మిన వ్యాపార యజమానులపై ఇంతేజార్‌గంజ్ మిల్స్ కాలనీ, ఆయా స్టేషన్‌లలో కేసులు నమోదు చేయించినట్లుగా వారు తెలిపారు .ఇందులో భాగంగా రాజేష్ మాట్లాడుతూ వినియోగదారులను మోసం చేస్తూ ఆశీర్వాద్ పైపుల కంపెనీ పేరుతో నకిలీ పైపులు అమ్మినవారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేయించడం జరుగుతుందని ముఖ్యంగా వినియోగదారులు కూడా ఆశీర్వాద్ పైపులపై క్యూఆర్‌కోడ్‌లను అనుసరించి విక్రయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# కూల్ వాటర్ ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోండి

**-సహకార బ్యాంక్ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్**

*భీమదేవరపల్లి, ఆగష్టు 23, ప్రభాతవార్త*



మండలకేంద్రంలో దివిశాల సహకార బ్యాంకు సభ్యులు సూచనల మేరకు విశాల సహాకారం సంఘం ఆధ్వర్యంలో విశాల కూల్ ఆర్‌ఓ యూవీ వాటర్ ప్లాంట్‌ను నేడు ప్రారంభిస్తున్నట్లు కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేడు వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సందర్భంగా దాదాపుగా 27 లక్షలతో వాటర్ ప్లాంట్‌ను 5000లీటర్ల సామర్ధ్యం గల వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించనున్నట్లు ఎల్‌ఎస్సీఎస్ చైర్మన్, కేడీసీసీబీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హన్మకొండ హుజురాబాద్ తదితర పట్టాలలోకి వెళ్లకుండా మన ప్రాంతాల్లోనే ఏర్పాటు చేస్తున్నామని రైతులు ఇతరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శుభ కార్యక్రమాలకు కవాల్సిన వారు ముందూగా ఆర్డర్ చేసుకోవాలన్నారు. ఈసందర్భంగా అన్నారు. నేడు జరిగే ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యులుగా స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్‌హాజరవుతారని అలాగే పాలకవర్గ సభ్యులు, రైతులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో వైస్ చైర్మన్ ఎం. శేషు, సీఈఓ తిరుపతి, శివ డైరెక్టర్లు బి.రాజిరెడ్డి యం. సమ్మయ్య ముప్పు మహేందర్ పోషయ్య తదితరులున్నారు.

# వరంగల్ వార్త

## కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి శ్రీనివాస్ రాజీనామా

*ఐనవోలు,ఆగస్టు23,ప్రభాతవార్త*



కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వడిచర్ల శ్రీనివాస్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.వ్యకి ్తగత కారణాలతో పాటు నియోజకవర ్గ స్దాయి నాయకుల మధ్య సమన్వయ లోపం వల్ల కార్యకర్తల మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రవర్తిస్తున్న వారి మూలంగా తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.తాను 12 సంవత్సరాలుగా కాంగ్రెస్ మండల పార్టీఅధ్యక్షుడిగా పని చేసి పార్టీని బలోపేతం చేసినట్లు పేర్కొన్నారు.మండల అధ్యక్ష పదవికి మాత్రమే రాజీనామా చేస్తున్నట్లు వివరించారు.

## ఈవో కార్యాలయం త్వరగా పూర్తి చేయాలి

*ఐనవోలు,ప్రభాతవార్త*



ఐలోని శ్రీమల్లి కార్జునస్వామి దేవాలయం ఆవరణంలో నిర్మించ నున్న ఈవో కార్యాలయాన్ని త్వరగా పూర్తి చేయాలని కార్య నిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్‌రావు కాంట్రాక్టర్‌ను ఆదే శించారు. మంగళ వారం మల్లికార్జున స్వామి ఆల యం ఆవరణంలో ఈవో కార్యాలయంకు భూ సర్వే నిర్వహించి పిల్లర్స్ మార్కింగ్ చేశారు.కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయశాఖ కార్యనిర్వహక ఇంజనీర్ కనకదుర్గ ప్రసాద్‌రావు,డిప్యూటీ ఇంజనీర్ వీరచందర్‌రావు,అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా రాష్ట ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

*హసన్‌పర్తి, ఆగష్టు 23, ప్రభాతవార్త*

తెలంగాణ బీజేపి రథ సారథి బండి సంజయ్ అక్రమ అరెస్టుకు నిరసనగా



మంగళవారం హసన్‌పర్తి మండలం బీజేపి ఆధ్వర్యంలోరాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి 66వ డివిజన్ కార్పొరేటర్, బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గురుమూర్తి శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజేపి నాయకులపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా లాఠీ చార్జి కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఎవరికైనా ఉంటుందని హోంమంత్రి నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ట్విట్టర్‌లో కేటీఆర్ ప్రజలను రెచ్చగొడ్డం సరికాదు దమ్ముంటే ప్రజాక్షేత్రంలో కొట్లాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారపల్లి రామచంద్రారెడ్డి, బీజేపి జిల్లా కార్యదర్శి గుండమీది శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి గరిగె మాధవి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లశ్యామ్ సుందర్, జిల్లా కార్యదర్శి కందుకూరి సాయి చందు, మహిళా మోర్చా అధ్యక్షురాలు గోడిశాల లలిత, బీజేపి డివిజన్ ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి రమేష్, యువమోర్చా అధ్యక్షుడు పోలేపాక నిశాంత్, మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు కడిపికొండ పట్టాభిరెడ్డి, సీనియర్ నాయకులు దాసరి రాజు, దాది మధుసూదన్, పర్శ సతీష్, వెల్గేటి తిరుపతి రెడ్డి వేణు చారి తదితరులు పాల్గొన్నారు.




## గిరిజన బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీచేసిన ఎంపీపీ



**పాలకుర్తి, ఆగస్టు23, ప్రభాతవార్త:**
మండలంలోని గూడూరు గ్రామంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ఎంపీపీ నల్లనాగిరెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత లేని భోజనం పట్ల ఆయన జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. కూరగాయలు నాణ్యతలేని వాటిని సరఫరా చేస్తున్నారని, కోడిగుడ్డు సైజు అతిచిన్నగా ఉన్నదని అన్నారు. పాఠశాల ఆవరణలో చెత్తాచెదారం పడి ఉండడంపట్ల ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. సెలవులపత్రం లేకుండానే ఒక ఉపాధ్యాయుడు గైర్హాజరు పట్ల ఆయన పాఠశాల ప్రిన్సిపాల్‌ను వివరణ అడిగారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణకోసం టెండర్లు వేయగా టెండరు దారు సంబంధిత పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయలేదని అన్నారు.

## బంజారా కమ్యునిటి హాల్ నిర్మాణానికి స్థల పరిశీలన

**పాలకుర్తి, ఆగస్టు23, ప్రభాతవార్త:**
మండలకేంద్రంలో నిర్మించతలపెట్టిన బంజార కమ్యునిటి హాల్ నిర్మాణం కోసం మంగళవారం తహశీల్దార్ పాల్‌సింగ్ స్థల పరిశీలన చేశారు. ఆయన వెంట గిరిజన సంఘం నాయకులు లావుడ్య దేవానాయక్, ధరావత్ బాలునాయక్, ధరావత్ యాకూబ్‌నాయక్ రవిరాథోడ్ లావుడ్య దేవేందర్ మహేందర్, ట్రాన్స్‌కో ఏఈ జవహర్ లాల్ వెంకట్ నాగరాజు లకావత్ సురేష్‌నాయక్, బోడ నవీన్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ద్వంద వైఖరి ప్రజలు గమనిస్తున్నారు

**లింగాలఘణపురం, ఆగస్టు23, ప్రభాతవార్త:**



అవాస్తవ వార్తలతో పబ్బంగడుపుతున్న బడాజుటా పార్టీ, మత విద్వేషాలతో రెచ్చగొడుతున్న బీజేపీ నేతలు ఎమ్మెల్సీ కవితపై ఆరోపణలు అమానుషం అని లింగాలఘణపురం జడ్పీటీసీ, తెరాస రాష్ట్ర యువనాయకులు గుడివంశీధర్‌రెడ్డి ఒక ప్రకటనలో బీజేపీ మొండివైఖరిని ఒక ప్రకటనలో దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఈ మధ్య జరుగుతున్న బీజేపీ ద్వంసద వైఖరి ప్రజలు గమనిస్తున్నారని, ప్రజలకు ఏం చేశారో చెప్పకుండా బూటకపు మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. నేటికి కేంద్రం నుంచి రావాల్సిన 24లక్షల కోట్లు నిధులు రాలేదని మన రాష్ట్ర బీజేపీ నాయకులు అవి అడగరన్నారు. జిల్లాలో బండి పాదయాత్రకు జనం లేక వెలవెల బోతుందని, నిన్న బండిసంజయ్ ఎమ్మెల్సీ కవితపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలన్నారు. బీజేపీని జనం నమ్మే పరిస్థితిలేదని, తెలంగాణ సామాజిక గమనించాల్సిన విషయం అప్రమత్తం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మన రాష్ట్రంలో విచ్ఛిన్నకరమైన శక్తులు చిచ్చుపెట్టి శాంతి భద్రతలను విఘాతం కలిగించే కుట్ర పన్నారన్నారు. కేవలం అధికారం కోసమే మతపరమైన దాడులు సృష్టించి మన మధ్యే లొల్లి సృష్టిస్తున్నారన్నారు. తెరాసతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, అనేక సంక్షేమ పథకాలతో దేశంలో రోల్డ్‌మోడల్ మన తెలంగాణ అన్నారు. అర్హులందరికి ఆసరా పింఛన్లు ప్రజామోదిత ప్రభుత్వం మన తెలంగాణ అన్నారు.

# దొంగదీక్షలు మానుకో బండిసంజయ్

### బీజేపీ పిడికెడు టీఆర్ఎస్ మోపెడు... ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య



**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు23, ప్రభాతవార్త:**
స్టేషన్‌ఘన్‌పూర్‌నియోజకవర్గంలో బీజేపీ పిడికెడంతా టీఆర్ఎస్‌పార్టీ మోపెడంతా ఉందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మంగళవారం డివిజన్‌కేంద్రంలో మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య మాట్లాడారు. గత ఎనిమిదేళ్ల ప్రశాంతంగా ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్రంలోకి బీజేపీ రక్తపిశాచి వచ్చి తెలంగాణను నాశనం చేయడానికి గ్లోబల్ ప్రచారం చేస్తుందని విమర్శించారు. బీజేపీ పార్టీని అబాసుపాలు చేస్తూ రాష్ట్ర అధ్యక్షుడుబండిసంజయ్, అమిత్‌షా బూట్లు మోయడం సిగ్గుచేటన్నారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక బండిసంజయ్ పాదయాత్ర చేస్తున్నాడని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో పాదయాత్ర చేసుకోడానికి ప్రతీ ఒక్కరికి హక్కు ఉంటుంది కానీ ప్రశ్నించినందుకు గాను మీదికొండగ్రామంలో రామచందర్ అనే కాంగ్రెస్ కార్యకర్తను బీజేపీ గుండాలు కొట్టడం అమానుషమన్నారు. ఉచితాలు తీసివేస్తామని అనడం వల్లనే భయపడిన రైతులు, ప్రజలు సంజయ్‌ని తరిమికొట్టారని అన్నారు. నల్లచట్టాలు తెచ్చి 750మంది రైతుల చావులకు కారణం అయినందుకు మోడీ క్షమాపణ చెప్పడం జరిగిందన్నారు. కేంద్రం మోటర్లకు మీటర్లు పెడతామని అంటే కేసీఆర్ వద్దన్నారని గుర్తుచేశారు. దెబ్బకు దెబ్బ తీయడానికి టీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నారన్నారు. మోడీకి దమ్ముంటె దేశమంతా దళితబంధు ఇవ్వాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. లౌకిక వాదానికి వ్యతిరేకంగా కులమతాల మధ్య చిచ్చు పెట్టడానికి బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత ఇంటిపై బీజేపీ కార్యకర్తలు దాడి చేయడమే కాకుండా కేసీఆర్ కుటుంబాన్ని విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీకందుల రేఖగట్టయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు తాటికొండ సురేష్‌కుమార్, చిట్లఉపేందర్‌రెడ్డి, అజయ్‌రెడ్డి, జిల్లానాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**బచ్చన్నపేట, ఆగస్టు23, ప్రభాతవార్త:**
మండలంలో టీపీటీఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని జడ్పీఎస్ఎస్, పోచన్నపేటలోని జడ్పీఎస్ఎస్, చిన్నరామన్‌చర్ల, పోచన్నపేట, కాసీనగర్‌లోని ఎంపీపీఎస్, పోచన్నపేటలోని ఎన్‌పీఎస్ కేంద్ర ప్రాథమిక పాఠశాలను, ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం వెంటనే చొరవచూపాలని, కనీసం పాఠశాలల్లో పారిశుధ్య పనులు నిర్వహించుటకు ప్రతీ పాఠశాలకు స్కావెంజర్‌ను నియమించాలని, నూతన అకాడమిక్ సంవత్సరం ప్రారంభమైనప్పటికీ నేటికి విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందకపోవడం, ఉచిత యూనిఫామ్‌లు ఇవ్వకపోవడం, మధ్యాహ్నభోజనం బిల్లులు ఇవ్వకపోవడం సరైంది కాదని, ప్రభుత్వం బడుల నిర్వహణపట్ల నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను, బోధనేతర పోస్టులను



వెంటనే భర్తీచేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బందారపు లక్ష్మయ్య మాట్లాడుతూ భవిష్యత్‌లో విద్యారంగాన్ని కాపాడుకోవడానికి ఉపాధ్యాయుల హక్కులను కాపాడడానికి టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే పోరాటాలలోఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొనాలని, మన సమస్యల పరిష్కారానికి మనమే పోరాటాలు నిర్వహించాలని ఆవైపుగా ఉపాధ్యాయులు ఆలోచించి పోరాడే సంఘాలకుమద్దతు నిలువాలని కోరారు. కార్యక్రమంలో మహ్మద్ అంకుషావలి, జె.జీవరత్నం, ఎన్.సత్యవర్ధన్‌రెడ్డి, నరేష్, ప్రవీణ్, మహ్మద్ ఖలీల్ అహ్మద్, ఎన్.నరేందర్, జె.ఈర్యానాయక్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కేసీఆర్ అరాచకపాలన కొనసాగుతుంది



**కేసీఆర్ కుట్రతోనే బండిసంజయ్ అరెస్ట్**

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు23, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ తుగ్లక్ పాలన కొనసాగుతుందని బీజేపీ రాష్ట్ర నాయకులు మాదాసు వెంకటేశ్ విమర్శించారు. డివిజన్‌కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్రనాయకులు మాదాసు వెంకటేశ్ మాట్లాడారు. రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే కేసీఆర్ అక్రమ అరెస్టులను ప్రోత్సహిస్తున్నారన్నారు. మండలంలోని పామునూరు శివారులో మంగళవారం శాంతియుతంగా ధర్మదీక్ష చేపడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్‌కుమార్‌ను అక్రమంగా అరెస్టుచేయడాన్ని తీవ్రంగా ఖండించారు. బీజేపీని చూస్తే టీఆర్ఎస్ ప్రభుత్వానికి వణుకు పుడుతుందని, ఎమ్మెల్సీ కవిత నిర్వాకాన్ని ప్రశ్నిస్తున్న కాషాయదళం ఉనికిని తట్టుకోలేక రెండురోజులుగా బీజేపీ కార్యకర్తలు, నాయకులను అరెస్టుచేయించడమే తెరాస ప్రభుత్వం దినచర్యగా మారిందనా న్నరు. తప్పుచేసిన ఎంతటివారైనా చర్యలు తప్పవని పదేపదే చెప్పుకునే కేసీఆర్ తన బిడ్డ కవిత విషయంలో మౌనం వహించడాన్ని బీజేపీ ప్రశ్నించడం ఆయపనకు మింగుడు పడలేదని పేర్కొన్నారు. బండిసంజయ్ ధర్మాన్ని కాపాడే రాముడులాంటివాడని ఆయనకు తాము హనుమంతుని వలె వెన్నంటి ఉంటామని ప్రజాసంగ్రామయాత్ర కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మారుస్తున్న కేసీఆర్‌ను రానున్న ఎన్నికల్లో గద్దెదించి తరిమికొట్టడం ఖాయమని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ మండలాల బీజేపీ అధ్యక్షులు గట్టు కృష్ణగౌడ్, గొరిగె సంపత్, వల్లాల వెంకటేశ్, నాయకులు గుర్రంబాబు, తాళ్లపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల మధ్య చిచ్చుపెడుతున్న బీజేపీ

### ఎమ్మెల్యే రాజయ్య



**జఫర్‌గడ్, ఆగస్టు23, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రజల మధ్య బీజేపీ పార్టీ చిచ్చుపెడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. ఉప్పుగల్ గ్రామంలోనిరసన కార్యక్రమానికి డీసీసీబీ చైర్మన్ రవీందర్‌రావు, జడ్పీచైర్మన్‌సంపత్‌రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సంధ్యారాణి హాజరయా య్యరు. అనంతరంఉప్పుగల్లు గ్రామంలోఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ జరిగిన సంఘటన చాలా దురదృష్టకరం అని తెలిపారు.

ఎనిమిదేళ్ల నుంచి రాష్ట్రం ప్రశాంతంగా ఉందని, బండిసంజయ్ ప్రజాసంగ్రామ యాత్ర పేరిట దొంగపాదయాత్ర చేస్తున్నందున ప్రజలు బీజేపీ పార్టీని, బండిసంజయ్‌ని నమ్మలేకనే దొంగపాదయాత్రకు అనుకున్న కవరేజ్ రావడంలేదని అరాచకాలు సృష్టిస్తున్నారని బండిసంజయ్ వైఖరిని దుయ్యబట్టారు. దొంగపాదయాత్రలను స్వచ ్ఛందంగా అడ్డుకుంటామని, ఎమ్మెల్సీ కవితమీద నిరాధార ఆరోపణలు చేయించడమే కాకుండా ఆమె నివాసం మీదకు బీజేపీ గుండాలను తోలడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో అలజడులు సృష్టించి అది అడ్డంపెట్టుకుని అధికారంలోకి రావాలని ఇది బీజేపీ తీరుఅన్నారు. నిరసన కార్యక్రమాలు అడ్డుకునేందుకు ప్రజలుస్వచ్ఛందంగా వచ్చారన్నారు. కార్యక్రమంలో గుజ్జారి రాజు, బేబి శ్రీనివాస్, సుదర్శన్, కనకయ్య, సువర్ణ అయోధ్య, వివిధ గ్రామాల టీఆర్ఎస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మోడల్ పాఠశాల హస్టళ్లు ప్రారంభించేదెప్పుడో



## జిల్లా కలెక్టర్ స్పందించాలి..

**కాటారం, ఆగష్టు 23, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మూడు ప్రభుత్వ మోడల్ పాఠశాలలో గల విద్యార్థినుల వసతి గృహాలు నేటికి తెల్చుకోలేదని తెలంగాణ రాష్ట్ర మాలభేరి రాష్ట్ర కన్వీనర్ పీక కిరణ్, యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ ఆరోపించారు. కాటారంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రెక్కాడితే కానీ డొక్కాడని గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు నగరాలు, పట్టణాల్లో కార్పోరేట్ కళశాలలో చదువుకోలేని విద్యార్థులు ప్రభుత్వ మోడల్ పాఠశాలల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందారని కిరణ్, బాపు యాదవ్ తెలియజేశారు. మోడల్ పాఠశాల వసతి గృహాల్లో సమస్యల గూర్చి ఎవరూ పట్టించుకోవడం లేదని, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ పొందిన విద్యార్థినీలకు మోడల్ స్కూల్‌లలో హస్టలు ప్రారంభించకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీలకు చెందిన నిరుపేద విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని, ఇంటర్మీడియట్ విద్యా సంవత్సరం ప్రారంభమై నెలరోజులు గడుస్తున్నప్పటికీ విద్యార్థినీల తల్లిదండ్రులు సంబంధిత అధికారులకు ఎన్నిమార్లు తెలియజేసిన పట్టించుకునే నాధుడే లేడని ఆరోపించారు. జిల్లాలోని గంగారం, గణపురం, చిట్యాల ప్రాంతంలో గల మరో మోడల్ స్కూల్ పాఠశాలలో హస్టళ్లు నేటికీ ప్రారంభం కాలేదన్నారు. చాలామంది విద్యార్థులు తమ తమ లగేజీ ఆదర్శ పాఠశాలల్లో హస్టల్ భవనంలో పెట్టి ఇండ్లలోకి వెళ్లిపోయారని, ప్రథమ సంవత్సరం తరగతులు ఎప్పుడూ ప్రారంభిస్తారని, అడ్మిషన్ పొందిన విద్యార్థులు ఆదర్శ పాఠశాలలకు వెళితే హస్టళ్లు ప్రారంభించలేదని హస్టలు ప్రారంభించే సమాచారం తెలియజేస్తామని 20రోజులుగా సంబంధిత అధికారులు ఇదే సమాచారం తెలపుతున్నారనీ, విద్యార్థుల పట్ల అశ్రద్ధ వహిస్తున్నారని, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తక్షణమే విద్యార్థినీలను హస్టళ్లు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈవిషయమై జిల్లా అధికారులు హస్టళ్లకు సంబంధించిన మెటీరియల్, గ్యాస్ సిలీండర్లు ఇవ్వడం లేదని విద్యార్థినీల తల్లిదండ్రులు ఆరోపించారని, ఆదర్శ పాఠశాలల్లో వసతి గృహంలో అడ్మిషన్ పొందిన 90శాతం మంది నిరుపేద విదనఆయర్థులకు నెలరోజుల నుండి చదువుకునే భాగ్యం దక్కడం లేదన్నారు. హస్టల్ వార్డెన్‌లు, హసట్ల్ ఇంచార్జ్‌లు జిల్లా కలెక్టర్, డిఈఓకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్న స్పందన లేకపోవడంతో మోడల్ స్కూళ్ల హస్టళ్లు తెరుచుకోవడం లేదని ఆరోపించారు. జిల్లాలోని మూడు మోడల్ పాఠశాలలోని వసతి గృహాలను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. సమావేశంలో విద్యార్థి సంఘం నాయకులు అంగడి గణేష్, సతీష్, సంతోస్ పాల్గొన్నారు.




# కాటారంలో విఆర్ఏల అర్ధనగ్న ప్రదర్శన

## సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె విరమించేది లేదు

## విఆర్ఏల జిల్లా జాక్ కో-ఛైర్మన్ బండెల జితేందర్

**కాటారం, ఆగష్టు 23, ప్రభాతవార్త**

విఆర్ఏలకు సిఎం ఇచ్చిన హామీలు నెరవేరేంత వరకు నిరవధిక ధీక్ష సమ్మెను విరమించేది లేదని విఆర్ఏల జిల్లా జాక్ కో-ఛైర్మన్ బండెల జితేందర్ అన్నారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలో విఆర్ఏల నిరవధిక ధీక్ష శిభిరం 30వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా విఆర్ఏలు ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేఖంగా అర్ధనగ్న ప్రదర్శన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా విఆర్ఏల జిల్లా జాక్ కో-ఛైర్మన్ బండెల జితేందర్ మాట్లాడుతూ..ప్రగతి భవన్, అసెంబ్లీలో విఆర్ఏలకు ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, 30రోజులుగా సమ్మె చేస్తూ రోడ్ల మీదకు వచ్చి ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా విఆర్ఏల డిమాండ్లను పరిష్కరించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.



ఈనిరసన కార్యక్రమంలో జిల్లా కో-ఛైర్మన్ బండెల జితేందర్, కో-కన్వీనర్ బొడ్డు సతీష్, రాసమల్ల రమాదేవి, మండల ఛైర్మన్ పట్టి ల్మోయ్య, భక్తు రాజశేఖర్, పప్పుల రాజేశ్వర్, గజ్జెల సమ్మయ్య, విఆర్ఏలు శ్రీకళ, లక్ష్మీ, రాజేషం, బాలరాజు, సమ్మయ్య, పోచయ్య, నాగరాజు, నరేష్, పెద్దిరెడ్డి, రఘురాం తదితరులు పాల్గొన్నారు.

# విఆర్ఏల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

## మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపిన విఆర్ఏలు



**మల్హర్‌రావు, ఆగష్టు 23, ప్రభాతవార్త**

విఆర్ఏల డిమాండ్లను ప్రభత్వం వెంటనే పరిష్కరించాలని విఆర్ఏల సంఘం జాక్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన తాడిచర్లలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట 30వ రోజు నిరవధిక ధీక్షలో భాగంగా మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..కేసిఆర్ అసెంబ్లీలో విఆర్ఏలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో విఆర్ఏల జాక్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో విఆర్ఏల జిల్లా జాక్ కన్వీనర్ ఏనుగు రాజబాబు, మండల ఛైర్మన్ నారా రామయ్య, ప్రధాన కార్యదర్శి నారా మధూకర్, కో-ఛైర్మన్ నారా రామచంద్రం, విఆర్ఏలు చెంద్యాల స్వర్ణలత, కుమార్, మానస, నరేష్, శ్రీనివాస్, నీరజ, వెంకటలక్ష్మీ, రవి, మహర్షి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయంలో ఏకాహం



**మహముత్తారం, ఆగష్టు 23, ప్రభాతవార్త**

మండలంలోని బోర్లగూడెంలో గల శ్రీ సీతారామంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ మాసంను పురస్కరించుకొని ప్రతి యేటా నిర్వహించే ఏకాహం భజనను మంగళవారం ప్రారంభించారు. 24గంటల పాటు ఆలయంలో భజన సంకీర్తనలు నిర్వహించుకుంటూ గ్రామ ప్రజలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఉంటారు. భక్తి శ్రద్ధలతో స్వామి వారికి అభిషేకాలు మరియు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయంలో భక్తి పాటలతో భక్తులు ఎంతో ఉల్లాసంగా ఆనందంగా గడుపడం విశేషం. అదేవిధంగా మండలంలోని ఆయా ఆలయాల్లో శ్రావణ మాసం సందర్భంగా ఏకాహం కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈకార్యక్రమంలో సర్పంచ్ గంట వనజ-కొండాల్ రెడ్డి, వార్డు సభ్యులు, భజన పరులు అందె భాస్కరా చారి, సమ్మయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

## సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి



**పలిమెల, ఆగష్టు 23, ప్రభాతవార్త**

పలిమెల గ్రామ పంచాయతీని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి అన్నారు. రాత్రి వేళలలో పశువులను రోడ్లపైకి రానివ్వ వద్దని అన్నారు. గ్రామ పంచాయతీని పరిశుభ్రంగా ఉంచేందుకు గాను ప్రజలు సహకరించాలని కోరారు. పలిమెల గ్రామ పంచాయతీలోని హమ్లెట్ గ్రామం కామన్‌పల్లిలో పారిశుద్ధ్య పనులను సర్పంచ్ పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మార్పిఎస్ తలపెట్టిన బంద్ విజయవంతం

## ఇంద్రకుమార్ మెగ్వాల్‌కు కొవ్వత్తులతో నివాళులు



**మల్హర్‌రావు, ఆగష్టు 23, ప్రభాతవార్త**

రాజస్థాన్‌లో ఉపాధ్యాయుని చేతిలో దారుణ హత్యకు గురైన ఇంద్రకుమార్ మెగ్వాల్ హత్యను నిరసిస్తూ ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలు బంద్‌లో స్వచ్చంధంగా పాల్గొన్నాయి. ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ మాదిగ ఆధ్వర్యంలో దళిత విద్యార్థి ఇంద్ర కుమార్ మోగ్వాల్ ఆత్మశాంతి కలగాలని కొవ్వత్తులతో ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..9సంవత్సరాల దళిత విద్యార్థిని కుండలో నీళ్లను తాకడని ఉపాధ్యాయుడు కుల వివక్షతో అత్యంత పాశవికంగా కొట్టి చంపడం దారుణమన్నారు. వెంటనే ఉపాధ్యాయునిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ ఉపాధ్యక్షుడు దుగ్యాల సంపత్ మాదిగ, వల్లెంకుంట సర్పంచ్ శనిగరం రమేష్, మంథని సమ్మయ్య, చంద్రగిరి అశోక్, నారమల్ల రాజయ్య, తుంగపల్లి సాత్విక్, ఇందారపు రాజయ్య, రాకేష్, అజయ్, అరవింద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో 539 గొర్రెల యూనిట్లు మంజూరు

## పెంపకందారులు నేటి నుండి డిడీలు తీయాలి

## పశువైద్యాధికారి డా.జగపతి రావు

**మల్హర్‌రావు, ఆగష్టు 23, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తొమ్మిది గ్రామ పంచాయతీల్లోని మొత్తం 539 గొర్రెల యూనిట్లు మంజూరు అయ్యాయని పశు వైద్యాధికారి డా.జగపతిరావు తెలిపారు. మంగళవారం మండలంలోని కొయ్యూర్‌లో గల ఎమ్మార్సి భవనంలో ఆయా గ్రామాల యాదవ సంఘం అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మంజూరైన యూనిట్లకు నేటి నుండి పెంపకం దారులు డిడీలు చెల్లించాలని పేర్కొన్నారు. మంజూరైన యూనిట్లకు గాను ముందుగా రుద్రారం, అన్సాన్‌పల్లి, నాచారం, తాడిచర్ల విడుతల వారీగా తదితర గ్రామాల్లోని పెంపకం దారులకు అందించనున్నట్లుగా తెలిపారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ పశు వైద్యులు హరి నాయక్, యాదవులు మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయిని రాజయ్య, మేరుగు రాజయ్య, బొంతల రాజు ఆయా గ్రామాల యాదవ సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.



## జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సంస్థ మనుగడ.. అందరి బాధ్యత

### అభివృద్ధి కోసం అందరి సహకారం అవసరం... గైర్హాజర్ శాతం తగ్గిస్తాం
### రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యం... ఎస్‌డిఎల్ సామర్థ్యం పెంపు తప్పనిసరి
### భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు



**భూపాలపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త**

సంస్థ మనుగడ సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరి బాధ్యత అని, భూపాలపల్లి ఏరియా అభివృద్ధి కోసం అందరి సహకారం తీసుకుంటామని భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన బళ్లారి శ్రీనివాస్‌రావు అన్నారు. భూపాలపల్లి ఏరియా గతంలో ఉత్పత్తి-ఉత్పాదకత విషయంలో గణనీయంగా ముందుండగా గత కొంత కాలంగా వెనకబడి ఉందని అన్నారు. ఇందుకు పలు రకాల కారణాలు ఉన్నప్పటికి అన్ని రకాల సమస్యలను అదిగమించి భూపాలపల్లి ఏరియాకు పూర్వ వైభవం తీసుకురావటంతో పాటు ఉత్పత్తిలో ముందు వరసలో నిలుపుటకు కృషి చేస్తామని జీఎం శ్రీనివాసరావు వెల్లడించారు. సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ శ్రీధర్, సింగరేణి డైరెక్టర్ బలరాం తనకు భూపాలపల్లి ఏరియా బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భూపాలపల్లి ఏరియా జీఎంగా పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన తీసుకోనున్న పలు చర్యలతో పాటు ఇతర వివరాలను వెల్లడించారు.

**-ఉత్పత్తిలో వెనుకంజ...**

ఏరియాలోని ఉపరితల గనులైన కేటికే ఓసీపీ 02లో రోజుకు 3000 టన్నులు ఉత్పత్తి చేయాల్సి ఉండగా 2500 ఉత్పత్తి జరుగుతుందని, కేటికే ఓసీపీ 03లో 5000 టన్నులు ఉత్పత్తి జరగాల్సి ఉండగా కేవలం 2000 టన్నులు ఉత్పత్తి జరగటం చాలా బాధాకరం. ఓసీపీ 03లో భూసేకరణ విషయంలో కొన్ని సమస్యలు ఉన్నాయి. 130 ఎకరాల నష్టపరిహారం విషయంలో జాప్యం జరుగుతుందని, ఈ విషయంలో కలెక్టర్, రెవిన్యూ అధికారుల సహకారంతో సమస్యను అదిగమిస్తాం. దీంతో ఓసీపీ 03లో రోజుకు మరో 2000 టన్నుల ఉత్పత్తి పెరుగుతుంది. అదే విధంగా భూగర్భ గనులలో ఉత్పత్తి గణనీయంగా తగ్గుముఖం పట్టింది. రోజుకు కేటికే 1లో 1040 టన్నులకు 750, కేటికే 5లో 1320కు 730, కేటికే 6లో 800కు 450, కేటికే 8కు 1600కు 600 టన్నుల ఉత్పత్తి నమోదవుతుంది. దీంతో రోజుకు 50 నుండి 60 శాతం ఉత్పత్తి జరుగుతుందని, భవిష్యత్‌లో 85 శాతంకు పెంచుటకు చర్యలు తీసుకుంటాం. ఏరియాలోని కేటికే 1లో 8, కేటికే 5లో 10, కేటికే 6లో 6, కేటికే 8లో సింగరేణికి చెందిన 5 డ్రిల్స్ ఉత్పత్తి చేస్తున్నాయి. అవుట్ సోర్సింగ్‌కు సంబందించిన 6 డ్రిల్స్‌కు బదులు రెండు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నాయి.

**-ఎస్‌డిఎల్ సామర్థ్యంను పెంచుతాం...**

భూపాలపల్లి ఏరియాలోని గనులలో ఎస్‌డిఎల్ యంత్రాల సామర్థ్యం 77 టన్నుల బొగ్గును వెలికితీసు ్తన్నాయి. ఇతర ఏరియాల్లో ఒక్క ఎస్‌డిఎల్ యంత్రం 120 నుండి 130 టన్నులు వెలికితీస్తుండగా కనీసం భూపాలపల్లి ఏరియాలో 100 టన్నుల బొగ్గును వెలికితీసేందుకు కార్యాచరణ రూపొందిస్తాం. అంతేకాకుండా ఎస్‌డిఎల్ యంత్రాల పనిగంటలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవటం ద్వారా ఉత్పత్తి సైతం పెరుగుతుందని, ఇందుకోసం చర్యలు చేపడుతాం. అంతేకాకుండా కార్మికుల పని గంటలను సైతం పూర్తి స్థాయిలో అమలు జరిగేలా చూస్తాం. అదే విధంగా డ్రిల్స్ వినియోగం పెంచటంతో పాటు యావరేజి బ్లాసింగ్ పెంచటం జరుగుతుంది.

**-గైరా ్హజర్ తగ్గించుటకు కౌన్సిలింగ్...**

భూపాలపల్లి ఏరియాలో గల మ్యాన్ పవర్‌లో గైర్హాజర్ శాతంను క్షున్నంగా పరిశీలన చేసి ఏ గ్రూపునకు చెందిన వారు నిత్యం విధులకు హాజరు కావటం లేదు. అందుకు గల కారణాలు...తదితర వివరాలను సేకరించి కౌన్సిలింగ్ నిర్వహిస్తాం. వారసత ్వ ఉద్యోగాలు సాధించిన వారిలో అధికంగా విద్యావంతులు ఉన్నందున కంపనీకి వారి అవసరాలను గుర్తించి తగు రీతిలో కౌన్సిలింగ్ నిర్వహిస్తాం. సింగరేణి కార్మిక సంఘాల సహకారంతో గైర్హాజర్ కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించటం ద్వారా సమస్యను అధిగమిస్తాం.

**-ఉత్పత్తి పెంపు విషయంలో కసరత్తు...**

ఏరియాలో ప్రస్తుతం 55 నుండి 60 శాతం ఉత ్పత్తి మాత్రమే జరుగుతుంది. ఏరియాకు యాజమాన్యం 2022-23 ఆర్థిక సంవత్సరంకు 4 మిలియన్ టన్నుల లక్ష్యంను ఇచ్చారు. ఉపరితల, భూగర్భ గనులలో పని స్థలాలను గుర్తించి వాటిలో బొగ్గు నిల్వలను బయటకు తీసుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తాం. ఏరియాలోని భూగర్భ గనులలో డిఫిల్లరింగ్ పద్దతిలో ఇసుకను నింపుటకు అవసరమైన ఇసుక లేదు. ఇసుక కొరతను అధిగమించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. రక్షణతో కూడిన ఉత్పత్తిని పెంచటం కోసంతో పాటు గనులలో ప్రమాదాల నివారణకు ఏరియా స్థాయిలో ప్రత్యేక కమిటీని వేసి నివారణ చర్యలు తీసుకుంటాం.

**-కార్మిక సంక్షేమం కోసం...**

భూపాలపల్లి ఏరియాలోని కార్మికులకు ఇప్పటికే 52 శాతం గృహవసతి కల్పించటం జరిగింది. నూతనంగా 8 ఇంక్లయిన్ కాలనీలో మరో 1000 క్వార్టర్స్ నిరా ్మణం పనులు వేగవంతంగా సాగుతున్నాయి. దశలవారిగా కార్మికులకు కేటాయించటం జరుగుతుంది. కార్మికుల కోసం కమ్యూనిటీ హాల్స్, లైబ్రరీ, మంజూర్‌నగర్‌లో ప్రాంతీయ వైద్యశాల, స్విమ్మింగ్ పూల్, పార్క్‌లు, స్కాట్ డెన్, విశాలమైన సే ్టడియం తదితర ఏర్పాటు చేశాం. మరిన్ని సదూపాయాలు, సౌకర్యాల కల్పనకు సిద్దంగా ఉన్నాం.

## వ్యాదుల పట్ల అశ్రద్ధ వహించరాదు



**మొగుళ్ళపల్లి, ఆగష్టు 23, ప్రభాతవార్త:**

సీజనల్ వ్యాదుల పట్ల అశ్రద్ధ వహించరాదని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డా.సంద్య అన్నారు.మంగళవారం మండలంలోని పాత ఇస్సీపేట గ్రామంలో పిహెచ్‌సి ఆద్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా వర్షాకాలంలో వ్యాదుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు,తదితర విషయాలను ప్రజలకు వివరించారు.గ్రామంలో 68 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోచ్చు సరళ శ్రీనివాస్,ఎంపివో శ్రీనివాసరావు,సిహెచ్‌వో వెంకట స్వామి,హెల్త్‌అసిస్టెంట్ బిక్షపతి,ఎఎన్‌ఎం అర్.సునిత,పంచాయితి సెక్రెటరి శ్రీనివాస్ రావు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలకుల విధానాలతో నష్టపోతున్న కార్మికులు

### ఐఎన్‌టియుసి సెక్రటరి జనరల్ బి జనక్ ప్రసాద్

**భూపాలపల్లి, ఆగష్టు23, ప్రభాతవార్త**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల మూలంగా సింగరేణి కార్మికులు నష్టపోతున్నారని ఐఎన్‌టియుసి సెక్రటరి జనరల్ బి జనక్ ప్రసాద్ అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని ఐఎన్‌టియుసి బ్రాంచీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు అమలు చేస్తున్న చట్ట వ్యతిరేక విధానాలతో సింగరేణి కార్మికులకు తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టానికి వ్యతిరేకంగా కార్మికుల రిటైరె ్మంట్ వయస్సు 61 ఏళ్లకు పెంచటంతో కార్మికులకు రావల్సిన పెన్షన్, గ్రాడ్యూటి నష్టపోతున్నారని అన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల కాలపరిమతి పూర్తయి రెండు ఏళ్లు గడచినా నేటి వరకు సింగరేణిలో ఎన్నికలు నిర్వహించక పోవటం పట్ల తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంకు భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య అధ్యక్షత వహించగా సెంట్రల్ కమిటీ నాయకులు సిద్దంశెట్టి రాజమౌళి, గుమ్మడికుమారస్వామి, కాంపెల్లి సమ్మయ్య, పసునూటి రాజేందర్, దేవి భూమయ్య, రఘుపతిరెడ్డి, నరేందర్, వికాస్‌కుమార్‌యాదవ్, పవన్‌కుమార్, సదానందం, భూపాలపల్లి బ్రాంచీ నాయకులు బొడ్డు అశోక్, మదుకర్‌రెడ్డి, బి రాములు, రాజయ్య, వేణుగోపాల్, శనిగరపు శ్రీనివాస్, కృష ్ణ, గట్టు రాజు, రాయమల్లు, సంది జనార్దన్, శ్రీనివాస్, రాయగట్టు, లక్ష్మినారాయణ, భాస్కర్, భద్రయ్య, కుమారస్వామి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీస్ ఆద్వర్యంలో విద్యాసంస్దలు బంద్

**మొగుళ్ళపల్లి, ఆగష్టు 23, ప్రభాతవార్త:**

రాజాస్దాన్ లోని పాఠశాలలో దళిత విద్యార్ది ఇందర్ కుమార్ మేఘ్వాల్ కుండలో నీళ్ల తాగినందుకు ఉపాద్యాయుడు కోట్టడం మూలానే చనిపోవడం జరిగిందని నిరసిస్తూ ఎమ్మార్పీస్ ఆద్వర్యంలో మండలంలో మంగళవారం విద్యాసంస్దల బంద్ నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సమాంజంలో దళితుల పట్ల ఇంకా చిన్న చూపు చుస్తూన్నారని, ఇలాంటి ఘటనలు రోజు,రోజుకు పెరిగి పోతున్నాయని అనామక చర్యలకు పాల్పపడే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ మండల అదికార ప్రతినిధి జీడి సంపత్, జిల్లా నాయకులు మంగళపల్లి శ్రీనివాస్,బండారి రామస్వామి, ప్రసాద్, మల్లెశ్, మహేందర్ తదితరలు పాల్గొన్నారు.

## కార్మికుల పక్షాన ఎంతో సాధించాం

### గుర్తింపు సంఘంగా అనేక హక్కుల సాధన
### టీబీజీకేఎస్ బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ కొక్కుల తిరుపతి

**భూపాలపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త**



గత సింగరేణి గుర్ ్తింపు సంఘం ఎన్నికల్లో గని కార్మికులకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో నెరవేర్చటం జరిగిందనితెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ కొక్కుల తిరుపతి వెల్లడించారు. మంగళవారం పట్టణంలోని బ్రాంచీ కార్యాలయం ఆవరణలో ఆయన మాట్లాడారు. 2017 అక్టోబర్ 5లో నిర్వహించిన గుర్తింపు ఎన్నికల్లో గెలిచిన అనంతరం కోలిండియాలో అమలు కానటువంటి అనేక డిమాండ్లను కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమం త్రి కేసిఆర్, టీబీజీకేఎస్ రాష్ట్ర అద్యక్షుడు బి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ కెంగర్ల మల్లయ్య ఆద ్వర్యంలో సాధించటం జరిగిందని అన్నారు. సింగరేణి చరిత్రలో అమలు కానటువంటి లోకల్ రిజర్వేషన్‌లను అమలు చేయటం వలన తెలంగాణ రాష్ట్రంకు చెందిన స్థానికులకు ఉద్యోగ అవకాశం కల్పించటం జరిగిందని తద్వారా 15 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించాయని, రానున్న రోజులలో 95 శాతం స్థానికులకు ఉద్యోగాలకు వచ్చేందుకు కృషి జరుగుతుందని అన్నారు. కార్మికుల తల్లిదండ్రులకు కార్పోరేట్ స్థాయి వైద్య సదూపాయంను కల్పించటం వలన కోటి వరకు వైద్యం అందుతుందని అన్నారు. కార్మికుల కుటుంబాలకు ఉచితంగా విద్యుత్‌ను అందించటంతో పాటు ఏసీ సదూపాయం కల్పించటం జరుగుతుందని, 10 శాతం ఇంటి అద్దె చెల్లించటం వలన నెలకు ప్రతి కార్మికుడు 4 వేల చొప్పున ఆర్థికంగా లాభం జరుగుతుందని అన్నారు. భూపాలపల్లి ఏరియాలో కార్మికులకు గృహ వసతి కల్పించటం కోసం ఇప్పటికే 994 అత్యాదునికమైన క్వార్టర్స్ నిర్మించటం జరుగుతుందని, మరో 1000 కార్మికుల క్వార్టర్స్ నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయన్నారు. సింగరేణి వ్యాప్తంగా కారుణ్య నియామకాలను సీఎం కేసిఆర్ అమలు చేయటం మూలంగా 15 వేల మంది మెడికల్ బోర్డుకు ధరఖాస్తు చేసుకోగా అందులో 13 వేల మంది అన్‌ఫిట్ కాగా 11 వేల మంది కార్మికులు ఉద్యోగాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అంతే కాకుండా వారంతా ఏడాదిలో 190 మస్టర్లు పూర్తి చేస్తే జనరల్ మజ్దూర్‌గా అవకాశం కల్పించటం జరిగిందని వివరించారు. కరోనా సమయంలో సింగరేణి కార్మికుల కుటుంబాలకు అండగా నిలబడటం జరిగిందని, సింగరేణిలో మెరుగైన వైద్య సదూపాయం కల్పించటంతో పాటు ఆక్సిజన్ ప్లాంట్‌లను ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. సింగరేణిలో పీఎంఈ మస్టరు, కార్మికులకు యూనిఫాం, పిహెచ్‌డి మస్టర్లు రెండు, సింగరేణి బ్లాకుల ప్రవేటీకరణ నిలుపుదల వంటి అనేక కార్మికుల డిమాండ్లను 50 పరిష్కరించటం జరిగిందని కొక్కుల తిరుపతి వివరించారు.

## బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్



**భూపాలపల్లి, ఆగస్టు23, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మంగళవారం బీజేపి నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేయటం జరిగింది. బీజేపీ ఆద్వర్యంలో సీఎం కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తారనే సమాచారంతో భూపాలపల్లి పట్టణంలో రాష్ట్ర నాయకులు బట్టు రవి, దొంగల రాజేందర్, ఎరుకల గణపతి, సామల మదుసూదన్‌రెడ్డి, తుమ్మేటి రాంరెడ్డి, డాక్టర్ మనోహర్, సాంబయ్య, మంద మహేష్ తదితరులు పోలీసులు అరెస్ట్ చేశారు.

# నిబద్ధత కలిగిన నాయకుడు చిన్నవెంకయ్య

గార్ల, ఆగష్టు23 ప్రభాతవార్త:

ప్రజా, వ్యవసాకూలీల సమస్యల పరిష్కారం పట్ల, కమ్యూనిస్టు పార్టి బలోపేతంపట్ల, కుటుంబం ప్రజాసేవ, పార్టి సేవకు ప్రోత్సహిస్తు నిబద్ధత కలిగిన నాయకుడు చిన్నవెంకయ్యని సిపిఎం రాష్ట్రకార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. స్థానిక ఇంధిరానగర్ కాలనీ సొంతనివాసంలో అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన పాలడుగు చిన్నవెంకయ్య భౌతికకాయంను సందర్శించి రాష్ట్ర, జిల్లా,మండల నాయకులతో కలిసి పార్టి ఎర్రజెండాను కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాపసభలో ఆయన మాట్లాడుతు నిరుపేద దళితకుటుంబానికి చెందిన వెంకయ్య అవాంతరాలు, ఆటంకాలు ఎదుర్కోని సీనియర్ నాయకులు మంగపతిరావు, సత్తార్‌మియా, తదితర నాయకులకు అండగా నిలుస్తు, వ్యవసాయకూలీల సమస్యల పోరాటాలలో ముందువరుసలో నిలబడి పోరాటాలు చేశారని అన్నారు. పేదరికంలో కొట్టుమిట్టాడుతు పిల్లలను ఉన్నత చదువులను చదివిస్తు అటు పార్టి, ప్రజాసమస్యలపై పోరాటాలు చేస్తు కుటుంబాన్ని పార్టి సేవలోకి నడిపించిన నాయకుడన్నారు. పెద్దకుమారుడు భాస్కర్ మండల, జిల్లా స్థాయి నుండి సిఐటియు రాష్ట్రప్రధాన కార్యదర్శిగా, సిపిఎం రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులుగా ప్రజలకు సేవలందించేలా ప్రోత్సహిస్తు ఎదుగుదలకు ఎంతో కృషి చేశారని సూచించారు. ఆయన కుటుంబానికి పార్టి ఎల్లవేళల అండగా నిలుస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, సిఐటియు రాష్ట్ర అద్యక్షులు చుక్కరామయ్య, పోతినేని సుదర్శన్‌రావు, పి.సోమయ్య, నున్నా నాగేశ్వరావు, చావారవి, వంగూరి రాములు, రాజారావు, భూపాల్, కళ్యాణం వెంకటేశ్వర్లు, సాదుల శ్రీనివాస్, మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఉమామహేశ్వరావు, ఆంద్రప్రదేశ్ రాష్ట్ర సిఐటియు నాయకులు ఎవి నాగేశ్వరావు, కొప్పిశెట్టిసురేష్, ప్రభాకర్, రమా, వెంకటేష్, పద్మ, మధు, సోమయ్య, కందునూరి శ్రీనివాస్, రాజు, ఉపేందర్, రాజన్న, అశోక్, శ్రీనివాస్, కవిత, హరినాయక్, మహేష్, భారతి, యాకయ్య, సత్యనారాయణ, వీరభద్రం, కృష్ణ, అలవాల రామకృష్ణ, సత్యవతి, వివిధ పార్టిల నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, జంపాల వెంకన్న, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, రాధాకృష్ణ, సక్రు, ధనియాకుల రామారావు, కృష్ణగౌడ్, మురళితారకరామారావు, ఇల్లందు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియానాయక్ ఫోన్ ద్వారా భాస్కర్‌కు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని ప్రకటించారు.



## సిఐటియు రాష్ట్రప్రధాన కార్యదర్శి భాస్కర్‌కు పితృ వియోగం

గార్ల, ఆగష్టు23 ప్రభాతవార్త:

సిఐటియు రాష్ట్రప్రధాన కార్యదర్శి స్థానికుడు పాలడుగు భాస్కర్ తండ్రి పాలడుగు చిన్న వెంకయ్య(74) అనారోగ్యానికి గురై గత కొన్ని రోజులుగా ఆసుపత్రిలో చికిత్సపొంది తెల్లవారుజాము మంగళవారం మండల కేంద్రంలోని ఇంధిరానగర్ కాలనీ సొంతనివాసంలో తుదిశ్వాస విడిచారు. చిన్నవెంకయ్య సిపిఎం పార్టి సానుభూతి పరుడిగా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడిగా, అమరుడు సత్తార్‌మియా అనుచరుడిగా కూలీల సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాటాలు చేశారు. భార్య వెంకటమ్మ పార్టి సభ్యురాలిగా, వార్డుసభ్యురాలిగా సేవ లందించారు. పెద్దకుమారుడు భాస్కర్ సిఐటియు రాష్ట్రప్రధాన కార్యదర్శిగా, సిపిఎం రాష్ట్రకార్యదర్శి వర్గసభ్యులుగా ప్రజా, కార్మికసమస్యలపై పోరాటాలు చేస్తున్నారు. రెండవ కుమారుడు రవి హైదరాబాద్‌లోని ప్రగతి నగర్‌లో సిపిఎం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పాఠశాలలో పనిచేస్తున్నారు. మూడవ కుమారుడు ప్రభాకర్ ఏఐఎస్ కోచింగ్‌సెంటర్‌లో, కుమార్తె కవిత ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ నగరకమిటి సభ్యురాలిగా, రెండవ కుమార్తె సునిత అంగన్‌వాడి యూనియన్ నాయకురాలిగా పనిచేస్తు కుటుంబం కమ్యూనిస్టు సిద్ధాంతాలను అనుసరించే విధంగా ప్రోత్సహిస్తు తుది శ్వాసవరకు పార్టికే సేవలందించారు. తననేత్రాలు మరొకరి జీవితానికి వెలుగు నివ్వాలని నేత్రాలను ధానం చేశారు.



అన్ని పార్టిల నాయకులు, ప్రముఖులు, పార్థివదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.

## టిబి నివారణకు వైద్యాధికారులతో సహకరించాలి

గార్ల, ఆగష్టు23 ప్రభాతవార్త:

వైద్యుల సలహా, సూచనలు పాటించి సమాజంలో టిబి నివారణకు వైద్యధికారులతో సహకరించాలని వైద్యులు డాక్టర్ రాజేష్ అన్నారు. మంగళవారం స్థానిక కమ్యూనిటి ఆరోగ్య కేంద్రంలో టిబి నివారణ ఆవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్బంగా టిబి అనుమానితులు 25మంది నుండి కఫం శాంపిల్స్‌ను సేకరించి పరీక్షల నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి పంపించినట్లు ఆయన పెర్కోన్నారు. రెండు వారాలకు మించి దగ్గుతో బాధపడుతు ఉంటే, ఛాతిలో నొప్పి, జ్వరం, ఆకలి మందగించడం లక్షణాలు ఉంటే అశ్రద్ధచేయక ప్రభుత్వ ఆసుపత్రిలో కఫం పరీక్షలు చేసుకోవాలని, ఈపరీక్షలన్ని ఉచితంగా చేయబడుతాయని పెర్కోన్నారు. వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా మందులు అందిస్తారని ఆందోళన పడరాదని, వైద్యుల సలహా సూచనలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా సర్వెలెన్స్ అధికారి డాక్టర్ రాజేంద్రప్రసాద్, హెచ్ఈఓ శ్రీహరి, టిబి నోడల్ సూపర్‌వైజర్ రాధాకృష్ణ, ఎస్‌టిఎస్ జయరాం, టిబి బ్లాక్ కోఆర్డినేటర్ రాము, ల్యాబ్‌టెక్నిషియన్ ప్రేమ్‌సాగర్, ఏఎన్ఎం పద్మ, ఆశావర్కర్లు, తదితరులున్నారు.




## బిజెపి రాష్ట్రఅద్యక్షులు బండి సంజయ్‌ను గృహనిర్బందం చేయడం అమానుషం

గార్ల, ఆగష్టు23 ప్రభాతవార్త:

ప్రజాసంగ్రామ యాత్రని భగ్నం చేయాలనే దురుద్దేశంతో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బిజెపి రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని కరీంనగర్‌లోని ఆయన సొంత ఇంటిలో గృహనిర్బంధం చేయడం అమానుషమని బిజెపి పార్టి మైనార్టి రాష్ట్రకార్యదర్శి రావూక విమల్‌కుమార్‌జైన్ అన్నారు. గృహనిర్బంధం చేయడాన్ని నిరసిస్తు మండల అద్యక్షులు ఠాకూర్ జస్వంత్ ఆద్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి స్థానికంగా నిరసన తెలిపారు. రాష్ట్రంలో తెరాస ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, రాభోవు రోజుల్లో టిఆర్ఎస్ కుటుంబ నియంత పాలనకు రాష్ట్రప్రజలు ఐక్యంగా ఛరమగీతం పాడనున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బిజెపి పార్టి అధికారం చేపట్టి ప్రజలకు మంచి పరిపాలన అందించడం ఖాయమన్నారు. ఈకర్యాక్రమంలో జిల్లా నాయకులుజంపాల శ్రీను, మండల నాయకులు నాగేంద్రబాబు, జానిమియా, శేఖర్, బుచ్చిబాబు, దేవా, సందీప్, శివకృష్ణ, నరేష్, సందీప్, తదితరులున్నారు.



# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్‌లను ఖండించాలి

గార్ల, ఆగష్టు23 ప్రభాతవార్త:

అధికారపార్టి చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎత్తిచూపడంపై బిజెపి నేతల గొంతుకలు నొక్కే ప్రయత్నంలో ముందస్తుగా పార్టినాయకులను



అరెస్ట్ చేయడాన్ని బిజెపి మైనార్టి రాష్ట్రకార్యదర్శి రావూక విమల్‌కుమార్‌జైన్ తీవ్రంగా ఖండించారు. డిల్లీ లిక్కర్ కుంభకోణంలో తెరాస పార్టి ఎమ్మెల్సి కవిత ప్రమేయం ఉందని ఆరోపిస్తు బిజెపి నేతలు ఆమే ఇంటి ముందు నిరసనలకు దిగారని, ఈక్రమంలో నిరసనలు పెరిగి ప్రజల్లో అప్రతిష్ట పాలవుతుందనే అక్కసుతో అన్ని గ్రామాలలో పార్టి కార్యకర్తలు, నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం అమానుషమన్నారు. తెరాస ప్రభుత్వ విధానాలను ప్రజలు గమనిస్తునే ఉన్నారని, ప్రశ్నించే గొంతుకలను నొక్కడం వలన తప్పులు కప్పిపోవని విమర్శించారు. మండల అద్యక్షులు ఠాకూర్ జస్వంత్, ప్రధానకార్యదర్శి నాగేంద్రబాబు, లు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

## నిరసన తెలుపుతున్న బీజేవైయం నాయకుల అరెస్ట్‌ను ఖండిస్తున్నాం

**- ఇప్పుడు ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశాం...భవిష్యత్తులో స్థానిక ఎమ్మెల్యేను అడ్డుకుంటాం - కస్తూరి కార్తీక్‌రెడ్డి**

**- కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల కోసం ప్రభుత్వంతో రోజు కొట్లాడాల్సి రావడం సిగ్గుచేటు- సొల్ల క్రాంతి**

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహా కూడలిలో మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు కస్తూరి కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపి మీడియాతో మాట్లాడుతూ లిక్కర్ మాఫియా కుంభకోణంలో ఎమ్మెల్సీ కవితపై వచ్చిన ఆరోపణలకు తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో చేసిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బీజేవైయం నాయకులపై పోలీసులతో దాడి చేయించి, వారిని అరెస్టు చేయడాన్ని మండలశాఖ తరపున తీవ్రంగా ఖండిస్తూ అందుకు నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశామన్నారు. రాష్ట్రంలో నాయకులపై దాడులు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో స్థానిక ఎమ్మెల్యేను మండలంలో అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రధాన కార్యదర్శి సొల్ల క్రాంతి మాట్లాడుతూ కొటా ్లడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల కోసం ప్రభుత్వంతో కొట్లాడాల్సి రావడం సిగ్గుచేటన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుతో ప్రజలు కవితను ఓడిస్తే ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిస్తూ ఎమ్మెల్సీని చేయడం మీ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. లిక్కర్ మాఫియాలో తన ప్రమేయం ఉన్నట్లు వచ్చిన ఆరోపణలపై నిరసన తెలిపిన బీజేవైయం నాయకులపై పోలీసులతో దాడి చేయించి అరెస్టులు చేయించడం సరికాదని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెరుగు హన్మంత్‌గౌడ్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎదునూరి గోపి, కరెడ్ల మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు మెంగని మహేందర్‌రెడ్డి, దళిత నాయకులు మీసం శంకర్, బాధ నరేష్, సత్యం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నాం

## రైతు వేదికలు కట్టించారు,బిల్లులు ఇంతవరకు ఇవ్వలేదు
## ఎన్అర్ఈజీఎస్ పనుల బిల్లులన్నీ పెండింగ్‌లే
## అప్పులపాలై, ఆర్థికంగా చితికిపోతున్నాం



నెల్లికుదురు, ఆగష్టు 23,ప్రభాతవార్త
సర్పంచ్‌లుగా మాకు బిల్లులు రాక ఇబ్బందులు పడ్తున్నామని, అధికారులు వత్తిడిచేసి రైతు వేదికలు కట్టించారు, బిల్లులు ఇప్పించేటప్పుడు అధికారులేరని, రైతు వేదికలు నిర్మాణాలు చేసి 2 సంవత్సరాలైన పూర్తి స్థాయిలో 80శాతం బిల్లులు ఇవ్వలేదని, ఎన్అర్ఈజీఎస్ పనుల్లో చేసిన వివిద పనుల బిల్లులన్నీ పెండింగ్‌లేనని, దీనితో చెప్పుకోలేక,మొత్తుకోలేక అప్పుల పాలై, ఆర్ధికంగా సర్పంచ్‌లు చితికిపోతున్నామని రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బానోతు బీముడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బానోతు బీముడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్పంచ్‌ల సమావేశానికు ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు బీరవెళ్ళి యాదగిరిరెడ్డి హాజరై మాట్లాడుతూ... 15వ ఫైనాన్సు డబ్బులు మార్చి నుండి ఇప్పటివరకు రాలేదని వెంటనే కేంద్రప్రభుత్వం నిధులు విడుదల చేయాలన్నారు.రాష్ట్ర ఫైనాన్సు డబ్బులు చెక్కులు ఇచ్చినా,వాటిని ట్రెజరీల్లో జమచేసి 3నెలలైనా ఇంతవరకు చెక్కులు పాస్‌కావడం లేదన్నారు. చెక్కులు వేసిన వెంటనే బిల్లులు చెల్లింపు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. డంపింగ్ యార్డు షెడ్లు, క్రిమిటోరియాలకు వచ్చిన రికవరీ డబ్బులను లేకుండా చూడాలన్నారు.రైతు వేదికల బిల్లులను తక్షణమే చెల్లించాలని, ఎన్అర్ఈజీఎస్‌లో చేపట్టిన సిసి రోడ్ల బిల్లులు వెంటనే చెల్లించాలని,నూతంగా ఏర్పడిన గ్రామపంచాయితీలకు కొత్త భవనాలు మంజూరి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌లు కొమ్ము అనీల్,చింతకుంట్ల యాకయ్య, బొల్లెపల్లి శ్రీనివాస్, ఉప్పలయ్య, నారాయణ రెడ్డి, రాజు నాయక్,వీరన్న నాయకులు పరపాటి వెంకటొరెడ్డి, మాన్‌సింగ్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## బాలవికాస ఆద్వర్యంలో ఉచిత వైద్య శిభిరం



నెల్లికుదురు, ఆగష్టు 23,ప్రభాతవార్త
మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామంలో తొర్రూరు బాలవికాస ఆద్వర్యంలో శ్రీలక్ష్మి జనరల్ డాక్టర్ గోవర్ధన్‌నాయక్ నేతృత్వంలో ఉచిత ఆరోగ్య వైద్య శిభిరం నిర్వహించినట్లు బాలవికాస ప్రతినిధి రమ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతకుంట్ల యాకయ్య,తెరాస గ్రామశాఖ అధ్యక్షులు బొల్లు మురళి,వెంకన్న,సరిత,అస్పత్రి సిబ్బంది నజీర్,మాధవి,శ్రావణ్,సందీఫ్,సునిత గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అపరాధ రుసుంతో ఆగష్టు 31 వరకు గడువు

నెల్లికుదురు,ఆగష్టు 23,ప్రభాతవార్త
తెలంగాణ ఓపెన్‌స్కూల్ (టాస్) 10వ తరగతి,ఇంటర్మీడియేట్ 2022-23సంవత్సరమునకుగాను అవరాధ రుసుంతో ఆగష్టు 31 వరకు గడువు ఉందని ఓపెన్‌స్కూల్ వరంగల్ ఉమ్మడి జిల్లా కోఆర్డీనేటర్ శంకర్‌రావు తెలిపారు.మంగళవారం మండల విదా వ్యవనరుల కేంద్రంలో సిఆర్‌పిలు వీరస్వామి,బాస్కర్‌లతో కలిసి ఓపెన్‌స్కూల్‌కు సంబందించిన పోస్టర్‌ను ఆవిష్కరణ చేశారు.వివిరాల కోసం 9701575227ను సంప్రదించాలని సూచించారు.

## బతుకమ్మలు, బోనాలతో వీఆర్ఏల నిరసన

జనగామ టౌన్, ఆగస్టు23, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రంలో వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని జనగామ జిల్లా వీఆర్ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె దీక్ష మంగళవారం 30వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ ముందు బతుకమ్మలు బోనాలు, డప్పు కళాకారులతో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైల్వేస్టేషన్‌నుంచి కలెక్టరేట్ వరకు పన్నెండు మండలాలకు చెందిన వీఆర్ఏలు జనజాతర ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు బోనాలు, బతుకమ్మలతో నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా వీఆర్ఏల రాష్ట్ర జేఏసీ కోకన్వీనర్ రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలను పట్టించుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన పేస్కేల్ జీవో వెంటనే విడుదల చేయాలన్నారు. అర్హులైన వారికి ప్రమోషన్ ఇవ్వాలని, అలాగే మిగతా వారిన్యాయమైన డిమాండ్లను తెలంగాణ ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. వీఆర్వోల వ్యవస్థను రద్దుచేసిన అనంతరం మొత్తం భారం వీఆర్ఏల మీద పడిందని, అలాంటి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం సరైన పద్ధతి కాదని, సీఎం శాసనసభలో ఇచ్చిన హామీలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐదువందల మంది వీఆర్ఏలతో ర్యాలీ నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలోవీఆర్ఏల జిల్లా కన్వీనర్ శ్రీధర్, జలంధర్‌రెడ్డి, వెంకటేష్, ప్రసాద్, తులసమ్మ, రమేష్, ఐలేష్, సులోచన, రేణుక, గట్టయ్య, దివాకర్, యాదగిరి, ఉప్పలయ్య, అయోధ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ మాంజ్యానాయక్ మృతిపట్ల మంత్రి సంతాపం



దేవరుప్పుల, ఆగస్టు23, ప్రభాతవార్త:
దేవరుప్పుల మండలం నల్లకుంట తండా మాజీ సర్పంచ్ మాంజ్యానాయక్ సోమవారం సాయంత్రం అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు.

## పాలకుర్తిలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

పాలకుర్తి, ఆగస్టు23, ప్రభాతవార్త:
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్ అక్రమ అరెస్టుకు నిరసనగా మంగళవారం మండలకేంద్రంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనంచేసి అనంతరం నిరసన దీక్ష చేశారు. ఈసందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, రాష్ట్రనాయకులు రామ్మోహన్‌రెడ్డి, వెంగళ్‌రావు శాంతియుతంగా చేపడుతున్న ప్రజాసంగ్రామ యాత్ర చేపడుతున్నారని అలాంటి సమయంలో అక్రమంగా అరెస్టుచేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, నాయకులు రామోహన్‌రెడ్డి,వెంగళరావు, కమ్మగాని శ్రీకాంత్, ఉపేందర్, నవీన్‌రెడ్డి, రాజశేఖర్, సోమన్న, మారం రవికుమార్, నిరంజన్, హరికృష్ణ, శ్రీనివాస్, పెనుగొండ సోమేశ్వర్ పాల్గొన్నారు.

## గిట్టుబాటు ధర కల్పించడంలో రైతులు విఫలం



దుగ్గొండి, ఆగస్టు 23, ప్రభాతవార్త
రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని ఎవకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబురావు అన్నారు. మండలంలోని రేబల్లె,వెంకటాపురం పోనకల్ గ్రామాల్లో మంగళవారం ఏవకేఎఫ్ బృందం పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. ఆరుకాలం కష్టపడి పండించిన పంటలు నష్టపోయిన రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. ఏపుగా పెరిగే మొక్కజొన్న పత్తి, మిర్చి, అధిక వర్షాలకు దెబ్బతిని పోయాయన్నారు.

పంటల దిగుబడి చాలా తగ్గిపోయిందన్నారు. రైతులు పంటలు నష్టపోయిన పత్తిన ఎకరానికి రూపాయలు 20వేలు, మొక్కజొన్నకు రూ.15వేలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. పూర్తి స్థాయిలో అధికారులు పంటలు నష్టపోయిన రైతుల సర్వే చేయించి నివేదికలు ప్రభుత్వానికి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవకేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు పేరబోయిన ఐలోని, గటిక మొగిలి, సుధాకర్, వినోద, అనూష, రగువీర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం



జనగామ, ఆగస్టు23, ప్రభాతవార్త:
రాజస్తాన్ రాష్ట్రంలో శిశుమందిర్‌లో కుండలోనీళ్ల తాగినందుకు విద్యార్థి ఇంద్రకుమార్ మెగ్వాల్‌ను ఉపాధ్యాయుడు విచక్షణ రహితంగాకొట్టడంతో విద్యార్థి మృతిచెందిన సంఘటనను నిరసిస్తూ జనగామ జిల్లాకేంద్రంతోపాటు స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, బచ్చన్నపేట తదితర మండలాల్లోని విద్యాసంస్థలను మూసివేయించారు. ఈసందర్భంగా బంద్‌కు సహకరించి విజయవంతం చేసిన విద్యార్థి, ప్రజాసంఘాల నాయకులకు, పాఠశాల, కళాశాల యాజమాన్యాలకు జనగామ జిల్లాపక్షాన కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో ఆయా మండలాల ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధంచేసిన బీజేపీ నాయకులు

బచ్చన్నపేట, ఆగస్టు23, ప్రభాతవార్త:
మండలకేంద్రంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్‌ని, గోషామాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు మంగళవారం దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, యువమోర్చ మండల అధ్యక్షుడు బంగారు మహేష్, సీనియర్ నాయకుడు దొంతుల చంద్రమౌళి, కిసాన్‌మోర్చ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, కొన్నె మాజీ ఉపసర్పంచ్ మహిపాల్‌రెడ్డి, బాల్‌రెడ్డి, మేడేల్పాటి రమేష్, నవీన్‌కుమార్, కక్కెర్ల చంద్రం, రాంబాబు, రాములు, కేశయ్య పాల్గొన్నారు.

# పొనుగోడు పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలి

*గూడూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త*

మండలంలోని పొనుగోడు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చాలని, వెంటనే ఉపాధ్యాయులను నియమించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం డిమాండ్ చేసారు. ఈమేరకు మంగళవారం గూడూరు తహసిల్దార్ అశోక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేసారు. ఒకప్పుడు ప్రాథమిక పాఠశాలగా ఉన్న పొనుగోడులో కేవలం 17 మంది విద్యార్థులకే పరిమితమై పోగా నేడు ఉన్నత పాఠశాలగా అభివృద్ధి చెందిన 580 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తునా ్న ఉపాధ్యాయుల సంఖ ్య మాత్రం పెరగలేదని, ఆనాడు ఉన ్న రెండు ఉపాధ్యాయ పోస్టులే నేటికీ కొనసాగుతున్నాయని అన్నారు. పాఠశాల అభివృద్ధికి ఆ గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి కోరె వెంకన్న పలు రకాలుగా కృషి చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం లేకుండా పోయిందన్నారు. ఇటీవల ఈ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నలుగురు ఉపాధ్యాయులను డిప్యుటేషన్ వేసినప్పటికీ వారు ఇంతవరకు విధుల్లో చేరలేదని ఆరోపించారు. డిప్యుటేషన్ వేసిన ఉపాధ్యాయులు వెంటనే విధుల్లో చేరే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇప్పటికైనా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని ఈ సందర్భంగా పిడిఎస్‌యు నాయకులు తమ వినతిపత్రంలో డిమాండ్ చేసారు.



## లోడి ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన

*గూడూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త*

లోఢి సాంఘిక సేవాసంస్థ తన స్నేహహస్తం కార్యక్రమంలో భాగంగా మండలంలోని సీతానాగారం గిరిజన బాలుర ఆశ్రమోన్నతపాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు మంగళ వారం ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంస్థ ప్రాజెక్టు ఎద్యుకే టర్ కుసుమ సురేష్ పలు విశయాలను వివరించారు. క్యాన్సర్ వా ్యధికి కారణమయ్యే అలవాట్లు, వాటి వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కలిగించారు. శరీరంలోని ఏ అవయవానికైనా క్యాన్సర్ సోకవచ్చని, వీటిలో కొన్నింటిని మాత్రం ప్రారంభ దశలో గుర్తించి చికిత్స ద్వారా నయం చేయవచ్చని తెలిపారు. క్యాన్సర్ బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు పాటిస్తే ఎంతో మేలన్నారు. వ్యవసాయసాగు కొరకు రసాయన ఎరువులు వాడకుండా సేంద్రీయ పద్ధతిలో సాగు చేయడం ద్వారా ప్రమాదకర వ్యాధుల బారిన పడే పరిస్థితి ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం గాంగునాయక్, లోడి ప్రతినిధి పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## పంపిణి చేసిన మొక్కలను వృధా చేయవద్దు

*గూడూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త*

తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి పంపిణి చేస్తున్న మెక్కలను ఖచ్చితంగా ఇళ్ల ఆవరణలో నాటాలని, వృధాగా పడవేయవద్దని మండలంలోని దామరవంచ సర్పంచ్ దారావత్ కొమ్మాలు నాయక్ విజ్ఞపి ్త చేసారు. దామరవంచ గ్రామపంచాయతి పరిధిలో మంగళవారం ఇంటింటికి మొక్కలను పంపిణి చేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి గ్రామపంచాయతి నర్సరీలో మొక్కలను పెంచడం జరిగిందని, వాటిని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటింటికి పంపిణి చేయడం జరుగుతున్నదన్నారు. గ్రామప్రజలు కూడా తమ భాధ్యతగా వాటిని తమ ఇళ్ల ఆవరణలో నాటుకోవాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ కొరకు చేపడుతున్న హరితహారం లాంటి మహోద్యమాలను విజయవంతం చేయడానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతి పాలకవర్గంతో పాటు పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధ్యాయునిపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేయాలి : ఎంఆర్‌పీఎస్

*కొత్తగూడ ఆగస్టు 23 ప్రభాతవార్త*

రాజస్థాన్లో ఇంద్రకుమార్ మెగ్వాల్ అనే విద్యార్థిపై అగ్రకులానికి సంబంధించిన ఉపాధ్యాయుడు కుండలో మంచినీళ్ల త్రాగాడని ఆ విద్యార్థిపై విచక్షణా రహితంగా కొట్టి చంపడం జరిగింది.కావున మంగళవారం మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు కొత్తగూడ మండల ఎంఎస్‌పి ఇంచార్జీ మిడతపల్లి యాకయ్య ఆద్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల లను బంద్ చేయించారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిని చంపిన ఉపాధ్యాయుడిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదుచేయాలని అతన్ని ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎస పి గూడూరు మండల ఇంచార్జ్ తీగల వీరస్వామి మాదిగ,బాల్య శంకర్, కేదాసు ప్రసాద్,విహెచ్‌పిఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మైసు సమ్మయ్య ,కొట్టె విజయ్,కత్తి శంకర్,మిడతపల్లి విక్రమ్,ఎర్ర రామచందర్,గోనెల బాబు,మొగిలిపెల్లి రాధ తదితరులు పాల్గొన్నారు.




## బిక్షాటన చేస్తూ నిరసన తెలుపుతున్న వీఆర్‌ఏలు

*కొత్తగూడ ఆగస్టు 23 ప్రభాతవార్త*

వీఆర్‌ఏలు తమ హక్కులకై చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం నాటికి 30 రోజులు కావడంతో మండల కేంద్రంలో బిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వీఆర్‌ఏ మండల జాక్ సంఘం అధ్యక్షులు చెన్నూరి రవి మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసిఆర్ ఇచ్చిన హామీలు వీఆర్‌ఏలకు పే స్కేల్ జీవోను విడుదల చేయాలని,అర్హులైన వీఆర్‌ఏలకు ప్రమోషన్ కల్పించాలని,55 సంవత్సరాలు నిండిన వీఆర్‌ఏల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నర్సయ్య,వెంకటేష్,ప్రధానకార్యదర్శి సాంబయ్య,ప్రచార కార్యదర్శి శ్రీలత,కోశాధికారి సురేష్,దుర్గం రవీందర్,ఐలయ్య,కళావతి,రాధాకృష్ణ,సమ్మక్క,సుశీల,గట్టి సత్యం తదితరులు పాల్గొన్నారు.






## రేపు ఐటీడిఏ ఆద్వర్యంలో గ్రీవెన్ సెల్

*కొత్తగూడ ఆగస్టు 23 ప్రభాతవార్త*

ఐటీడిఏ ఏటూరునాగారం ప్రాజెక్టు ఆధికారి ఆదేశాల మేరకు ఈ నెల 25న కొత్తగూడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు గ్రీవెన్ సెల్ నిర్వహించనున్నందున కొత్తగూడ,గూడూరు,గంగారం మూడు మండలాల్లో పనిచేయుచున్న అన్నీ విభాగాల ప్రభుత్వ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఎంపీడీఓ భారతి పిలుపునిచ్చారు.

## ఎంసెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సన్మానం

*మల్యాల, ప్రభాత వార్త:*

ఎంసెట్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించిన మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులను మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు అభిరామ్, మచ్చ రిషిక్‌లను అభినందిస్తూ, వీరికి ఇంజనీరింగ్ విభాగంలో చేరేందుకు తగిన సలహాలను, సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన లెక్చరర్‌లు పాల్గొన్నారు.

## కొండగట్టులో శ్రావణ భక్తుల సందడి

*మల్యాల, ప్రభాత వార్త:*

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం మంగళవారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. శ్రావణ మంగళవారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు కొండగట్టుకు తరలివచ్చి శ్రీ స్వామివారిని దర్శనానికి బారులు తీరారు. ఆలయంలో బెతల స్వామివారి ఆలయంతో పాటు శ్రీరాముల వారి ఆలయంలో కూడా భక్తుల సందడి నెలకొంది. మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు ఏర్పాట్లు చేపట్టారు.

## యువజన విభాగం జిల్లా అధ్యక్షుడికి సన్మానం

*మల్యాల, ప్రభాత వార్త:*

యాదవ హక్కుల పోరాట యువజన విభాగం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామానికి చెందిన కొక్కెర మల్లేష్ యాదవ్‌ని మంగళవారం పలువురు అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ లక్ష్మారెడ్డి, మ్యాడంపల్లి ఎంపిటిసి ముదిగంటి వనిత రాజిరెడ్డి, 4వ వార్డు సభ్యులు వొడ్నాల మారుతి, పోరెడ్డి రంజీత్, కొక్కెర మహేష్, నవీన్, లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

## బిజెపి శ్రేణుల ముందస్తు అరెస్టులు

*మల్యాల, ప్రభాత వార్త:*

మల్యాల పోలీసులు మంగళవారం మండలానికి చెందిన పలువురు బిజెపి నాయకులు ముందస్తుగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్‌ను పోలీసులు అరెస్టు చేయడంతో పార్టీ పిలుపు మేరకు నెలకొన్న ఆందోళన పరిస్థితుల దృష్ట్యా, అంతకు ముందు ఎమ్మెల్సీ కవిత రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బిజెవైఎం ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమం నిర్వహించే సమయంలో పోలీసులు అడ్డుకోవడం ముందస్తుగా పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత బండి సంజయ్ అరెస్టుతో పోలీసులు మరింత జాగ్రత్త పడి మండలంలో ఎలాంటి ఆందోళన కార్యక్రమాలు జరగకుండా పలుచోట్ల పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు.



# నకిలీ బీమా కేటుగాళ్ల ముఠా అరెస్టు

### -వరంగల్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి





**వరంగల్ క్రైమ్, ఆగష్టు 23, ప్రభాతవార్త**
నకిలీధృవపత్రాలతో పాలసీదారుల భీమా సొమ్మును స్వాహా చేస్తున్న ముఠాకు చెందిన ఎనిమిది నిందితులను టాస్క్‌ఫోర్స్ నల్లబెల్లి పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేయగా మరో పదకొండు మంది నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. నిందితుల నుంచి కారు, ట్రాక్టర్, ఒక లక్ష రూపాయల నగదు, ఒక ల్యాప్ టాప్, నకిలీ ధృవపత్రాలు, 11 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి అదనపు డిసిపి వైభవ్ గైక్వాడ్ వివరాలను వెల్లడిస్తూ నిందితులు గ్రామాలవారీగా ఏజెంట్లను నియమించుకొని వారి ద్వారా గ్రామాల్లో క్యాన్సర్, ఇతర దీర్ఘకాల వ్యాధితో బాధపడుతున్న వృద్ధులను గుర్తించి వారి కుటుంబ సభ్యులతో ఈ ముఠా సభ్యులు ఒప్పందం చేసుకొని, సదరువ్యాధిగ్రస్తుడి యొక్క ఆధార్ పాన్‌కార్డులను తీసుకొని భీమా సంస్థల నిబంధనలకు అనుగుణంగా సదరు వ్యక్తి వయస్సు ను సవరించిన నకిలీ ఆధార్ పాన్ కార్డులను సృష్టించి వాటి ద్వారా వ్యాధిగ్రస్తుడి పేరుపై పెద్ద మొత్తంలో భీమా పాలసీని తెరిచేవారు. భీమా సంస్థ నుంచి వచ్చే భీమా మొత్తం డబ్బులో ముఠా సభ్యులు పాలసీదారుడి కుటుంబ ఒప్పందం కుదుర్చుకున్న ప్రకారం వారికి వచ్చిన భీమా సొమ్ములో పది నుంచి 20% సొమ్మును అందజేసేవారు. అలాగే క్షేత్రస్థాయి దర్యాప్తు వచ్చే భీమా సొమ్మును నిందితులు స్వాహా చేసేవారు. ఈ ముఠా గత మూడు సంవత్సరాలుగా ఇలాంటి మోసాలకు పాల్పడ్డారని, ఈ ముఠా చేస్తున్న మోసాలపై పోలీసులకు సమాచారం రావడంతో రంగంలో దిగిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు ధర్యాప్తు నిర్వహించి నిందితులను అరెస్టు చేసినట్లుగా అదనపు డీసీపీ తెలియజేశారు. ఈ ముఠాను పట్టుకోవడం ప్రతిభ కనబర్చినటాస్క్‌ఫోర్స్ ఏసీపీ జితేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు నరేష్ కుమార్, వెంకటేశ్వర్లు, నల్లబెల్లి ఎస్సై రాజారాం, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్‌లు శ్యాం సుందర్, అశోక్ స్వర్ణలత, కానిస్టేబుళ్ళుసృజన్, శ్రవణ్, నాగరాజు, సురేష్ నవీన్, శ్యాం, శ్రీనివాసులను అదనపు డీసీపీ అభినందించారు.



## బాలల హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

### -బాలల పరిరక్షణ అధికారి రాజకొమురయ్య

**రేగొండ, ఆగస్టు 23, ప్రభాతవార్త**
మండలంలోని గూడెపల్లి మరియు లింగాల గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారానికి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో వివిధ విభాగాలకు చెందిన 16మంది సభ్యులతో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేశారు. బాలల సంరక్షణ ధ్యాంగా కమీటీలు పని చేస్తాయని, కమిటీ ఛైర్మన్‌లుగా స్థానిక సర్పంచ్‌లు ఎల్.ప్రసాద్‌రావు మరియు ఎం.విజయలక్ష్మీ, కార్యదర్శులుగా మౌనిక, కన్వీనర్‌లుగా స్థానిక అంగన్‌వాడీ టీచర్లు రజిత, కమల మరియు జయశ్రీలు వ్యవహరించనున్నట్లు రాజ్ కుమార్ తెలిపారు. ఎవరైనా బాలల హక్కులకు భంగం కలిగించినట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, పిల్లలకు ఏమైనా సమస్యలు ఎదురైతే 1098టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సత్యం, డిసిపియు సోషల్ వర్కర్ ఎం.శైలజ, ఔట్ రీచ్ వర్కర్ పి.సోషల్ కుమార్, ఛైల్డ్‌లైన్ టీం మెంబర్ ఎల్.భాస్కర్, ఏఎన్ఎం సిహెచ్ సరస్వతి, టీచర్ మనోహర్, పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ కృష్ణ, ఆశా వర్కర్లు మమత, సుజాత, స రోజన, సారమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల అభ్యున్నతే విద్యాశాఖ లక్ష్యం

### డీఈఓ జి.పాణిని

**వెంకటాపూర్, ఆగస్టు 23, ప్రభాతవార్త**
విద్యార్థుల అభ్యున్నతే విద్యాశాఖ లక్ష్యమని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని అన్నారు. వెంకటాపూర్ మండలంలోని జవహర్‌నగర్ మాడల్ స్కూల్ ను ఆయన మంగళవారం సందర్శించారు. మధ్యాహ్న భోజనం ఏ విధంగా నిర్వహిస్తున్నారని వర్కర్లతో మాట్లాడారు. విద్యార్థులతో తరగతి గదిలో మాటా్లడి అకడమిక్ పరంగా మిడ్ డే మీల్స్, గర్ల్స్ హాస్టల్ లో ఉన్నటువంటి సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం వడ్డనలో ఏజెన్సీ వారికి, ఇటు విద్యార్థులకు తగిన సలహాలు సూచనలు చేశారు. విద్యార్థులు తమకు సోషల్ స్టడీస్‌పాఠ్య పుస్తకాలు అందజేయాలని కోరగా, ఆయన స్పందించి పాఠ్యపుస్తకాల ఇంచార్జీకి ఫోన్ చేసి బుధవారానికి అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. అలాగే కస్తూర్బా గాంధీ విద్యాలయం ఎస్ఓ బానోతు లలితకు హాస్టల్ అదనపు బాధ్యతలు అప్పగించడం, దానిని ఏ విధంగా నిర్వహించాలో, అకౌంటెంట్, మిడ్ డే మీల్స్ ఇంచార్జీలకు కలిపి సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ పాఠశాలల నిర్వహణ సక్రమంగా జరగాలని, అందుకు ప్రధానోపాధ్యాయులు పూర్తి బాధ్యత వహించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గండు కుమార్, కేజీబి ఎస్.ఓ లలిత, అకౌంటెంట్ రమ, మధ్యాహ్న భోజన ఇంచార్జీ పాలకుర్తి శ్రీధర్, పీడీ కుమార స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు విద్యుత్ కష్టాలు



### 15 రోజులైన పట్టించుకోని విద్యుత్ అధికారులు

### పంటను కాపాడుకునేందుకు అన్నదాతల ఇక్కట్లు

**నల్లబెల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త**
వరుణుడు కరుణించిన కరుణించకపోయిన అన్నదాతలకే అన్ని కష్టాలు ఇలాంటి కష్టాలతో పాటు విద్యుత్ అధికారులు పట్టించుకోకపోవడంతో పంట చేల్లకు బిందెలతో, బక్కిట్లతో నీళ్ల తీసుకెళ్లే కష్టం ఏర్పడుతున్న సంఘటన చెప్పకనే చెబుతున్నట్లుగా మండల కేంద్రం సమీపంలో చోటుచేసుకుంది. బాదిత రైతుల కథనం ప్రకారం గత 15 రోజులకు ముందు కొట్టిన భారీ వర్షాలకు పిడుగుపాటుతో సమీప వ్యవసాయ విద్యుత్, ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో దీనిపై సంబందిత విద్యుత్ శాఖాధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోక పోవడం లేదని బాదిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత పది రోజులుగా వేసవి కాలంతో సమానంగా ఎండలు కాస్తుండటంతో అన్నదాతలు సాగు చేసే పంటలకు మోటర్ల ద్వారా నీరందించాల్సి న సమయంలో ఈ సమస్య ఎదురు కావడంతో అన్నదాతలు సమీప వ్యవసాయ బావి నుండి సాగు చేసిన పంటలకు బిందెలు, బకెట్లతో నీళ్ల తీసుకొచ్చి పోయాల్సి న పరిస్థితి నెలకొని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు అన్నదాతలు వాపోయారు. మిరప నారు నాటే సమయం ఆసన్నం కావడంతో ఆ మిరప నారును తడిపేందుకు నీళ్ల లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని సుదూరం వెళ్లి నీళ్లను తీసుకురావాల్సి న పరిస్థితి నెలకొని ఉందని అన్నదాతలు పేర్కొన్నారు. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను దాదాపు 20 రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు సంబందిత శాఖాధికారులు మరో ట్రాన్స్‌ఫార్మర్ భిగించకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటని అన్నదాతలు పేర్కొన్నారు. ఓ పక్క రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తున్నామని చెబుతూ నాణ్యమైన ఉచిత కరెంట్‌ను ప్రతిష్టాత్మకంగా అందిస్తున్నప్పటికి సమస్యలు ఎదురైనా చోట విద్యుత్ శాఖ అధికారులు స్పందించకపోవడం పట్ల, ఆసమస్య పరిష్కారానికి దోహద పడకపోవడం పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నదాతలు వాపోయారు. ఇప్పటికైనా సంబందిత ఉన్నతాధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టి వెంటనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్ భిగించి అన్నదాతల కష్టాలను తీర్చడంతో పాటు పంట చేల్లను కాపాడాలని రైతన్నలు కోరుతున్నారు.



## బీజేపీ ఫ్లెక్సీలు ధ్వంసం.. మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

### నల్లజెండాలతో నిరసన..భారీగా మోహరించిన పోలీసులు

**జఫర్‌గడ్, ఆగస్టు23, ప్రభాతవార్త:**




మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో మంగళవారం ఉప్పుగల్లు, కూనూరు గ్రామాలలో బండిసంజయ్ సంగ్రామ యాత్ర గ్రామానికి రావద్దంటు తెరాస నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున రాకుండా అడ్డుకున్నారు. తెరాస పార్టీకి చెందిన పార్టీ కార్యకర్తలు, నాయకులు అధికసంఖ్యలో ఉమ్మడి వరంగల్‌జిల్లాల నుంచి ఉప్పుగల్లు శివారు వరకు నల్లజెండాలతోర్యాలీ నిరసన కార్యక్రమం చేపట్టారు. బీజేపీ నాయకులు ఏర్పాటుచేసిన రోడ్లకు ఇరువైపులా బీజేపీ భారీ కటౌట్లు, ఫ్లెక్సీలను చింపి ధ్వంసం చేశారు. అదేవిధంగాప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధంచేశారు. ఈసందర్భంగా భారీ ఎత్తున పోలీసులు చేరుకుని వారిని అడ్డుకున్నారు. దీంతో ఉప్పుగల్లులో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అనంతరం తెరాస నాయకులు రోడ్డుపై కూర్చొని నిరసన చేపట్టారు. అంతేగాకుండా ఉప్పుగల్‌గ్రామంలోనిరసన కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి నిరసన కార్యక్రమానికి వచ్చి కూనూరు మీదుగా వెళ్లుతున్న క్రమంలో అక్కడ ఏర్పాటు చేసిన బీజేపీ ఫ్లెక్సీలను చింపుతుండడంతో అక్కడే ఉన్న బీజేపీ నాయకులు అడ్డుకుని వారి కార్లు, అద్దాలు ధ్వంసం చేశారు. దీంతో అక్కడినుంచి వారు పారిపోయారని బీజేపీనాయకులు తెలిపారు.

